నవతెలంగాణ

మెదక్

1

బుధవారం | 11 డిసెంబర్ 2024 | www.navatelangana.com

కోమటి చెరువు ప్రాంతంలో టీటీడీ వెంకన్న ఆలయం నిర్మించాలి

-టీటీడీ చైర్మెన్‌ని కోరిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్ధిపేట



తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయం సిద్దిపేటలో కోమటి చెరువు వద్ద నిర్మించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు తిరుపతిలో నూతన బోర్డు చైర్మెన్ బీఆర్ నాయుడుని మంగళవారం కలసి కోరారు. ఆలయ నిర్మాణం కొరకు5ఎకరాల 10 గుంటల స్థలాన్ని మంజూరు చేశామని చెప్పారు. గతంలోనే టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు, స్థపతి పర్యటించి ఆలయ నిర్మాణానికి అవసరం అయిన స్థలాన్ని పరిశీలించారు. దానికి అనుగుణంగా ఆలయ నిర్మాణ నమునా, డిజైన్స్‌ను రూపొందించారని చైర్మెన్‌కి వివరించారు. వచ్చే బోర్డు మీటింగ్‌లో సిద్దిపేటలో వెంకటేశ్వర దేవాలయ నిర్మాణం కు ఆమోదం తెలిపి, మీరే ఆలయ నిర్మాణ పనుల శంకుస్థాపనకు ముఖ్యఅతిథిగా రావాల్సిందిగా కోరారు. చైర్మెన్ సానుకూలంగా స్పందించి, వెంటనే చీఫ్ ఇంజనీర్ అధికారి, సంబంధిత అధికారులను పిలిచి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

రైఫిల్ షూటింగ్‌లో ఉజ్వల విద్యార్థికి గోల్డ్ మెడల్

నవతెలంగాణ-సదాశివపేట



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో డిసెంబర్ 9న జరిగిన రాష్ట్రస్థాయి రైఫిల్ షూటింగ్ పోటీల్లో పట్టణంలోని ఉజ్వల కళాశాల విద్యార్థి అభిషేక్ గోల్డ్ మెడల్ సాధించారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో అండర్ 19 రైఫిల్ షూటింగ్ రాష్ట్రస్థాయి పోటీలో బాలుర 10 మీటర్ల ఓపెన్ సైట్ విభాగంలో అభిషేక్ గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఉజ్వల కళాశాల యాజమాన్యం కళాశాల ఆవరణలో విద్యార్థిని, కోచ్ మన్సూర్ అహ్మద్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ మాట్లాడుతూ అభిషేక్ రాబోయే కాలంలో జాతీయ స్థాయిలో తన ప్రతిభను కనబరిచి జాతీయస్థాయిలో మెడల్ సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థిని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అమరేందర్ రెడ్డి, కరస్పాండెంట్ పోల వెంకటేశం, డైరెక్టర్లు ముద్ద నాగనాథ్, రఘు వర్ధన్ రెడ్డి, లెక్చరర్లు సునీత, వరలక్ష్మి,నరేష్, చంద్రశేఖర్, నరసింహులు, సంగమేశ్వర్ రెడ్డి, గంగయ్య, అరుణ కుమారి, వైష్ణవి, రాజు, మమత తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన పశువైద్యం

ఆవులు	156272
గేదెలు	168998
గొర్రెలు	442103
మేకలు	231311

విభాగం	పోస్టుల	ఖాళీలు
మెటర్నీస్ అసిస్టెంట్స్ సర్జన్	49	14
వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్	10	3
జూనియర్ వెటర్నరీ ఆఫీసర్	20	1
లైవ్‌స్టాక్ అసిస్టెంట్	29	23
వెంటర్నరీ అసిస్టెంట్	41	11

- కీలక పోస్టులు ఖాళీనే
- సమన్వయ లోపంతో ఇష్టారాజ్యం
- సీజనల్ వ్యాధులు... సకలాంలో అందని వైద్యం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పశుసంవర్ధక శాఖలో కీలకమైన పోస్టులు ఖాళీగా ఉండడంతో వైద్యం పడకేసిందనే చర్చ ఉంది. పాడి పశువులు, సన్న జీవాలైన గొర్రెలు, మేకల పెంపకం వృద్ధి చెందుతోంది. జీవాలకు సీజనల్‌వాగా వచ్చే వ్యాధులకు సకాలంలో వైద్యం అందించాల్సిన పశు సంవర్ధక శాఖ పనితీరు పలు విమర్శలకు దారి తీస్తోంది. సమన్వయం లేకపోవడంతో పశువైద్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు కనిపిస్తుంది. వ్యాధుల నివారణతో పాటు వివిధ పథకాల అమల్లోనూ తీవ్రమైన నిర్లక్ష్యం, అవినీతి కనిపిస్తుంది. గతంలో అమలు చేసిన పథకాల్లో భారీ ఎత్తున అవినీతి జరిగినట్లు పలు ఆరోపణలున్నాయి.

సంగారెడ్డి జిల్లాలో పశు పోషణ పెరుగుతోంది. జిల్లా వ్యాప్తంగా అత్యధికంగా గొర్రెలు, మేకల పెంపకం జరుగుతోంది. జిల్లాలో 522 గొర్రెల పెంపకందార్ల ప్రాథమిక సహకార సంఘాలున్నాయి. వీరితో పాటు ఇతర సామాజిక తరగతుల వాళ్ల సైతం సన్న జీవాల్ని పెంచుతున్నారు. జిల్లాలో 442103 గొర్రెలు, 231311 మేకలున్నాయి. వీటితో పాటు పాడి పరిశ్రమ కూడా అభివృద్ధి చెందుతుండడంతో పశువులు, గేదెల సంఖ్య కూడా పెరుగుతోంది. జిల్లాలో 156272 ఆవులు, 168998 గేదెలున్నాయి. వీటితో పాటు పెంపుడు కుక్కలు, పిల్లులకు కూడా పశు వైద్య కేంద్రాల్లో వైద్యం అందించాల్సి ఉంటుంది. పవుశులు, గేదెలు, గొర్రెలు, మేకలకు సీజనల్‌గా పలు రకాల వ్యాధులు వ్యాపిస్తుంటాయి. సన్న జీవాల్లో నల్లల నివారణ, గాలికుంటు వంటి వ్యాధులు ప్రబలుతాయి.



పశుసంవర్ధక శాఖలో ఖాళీలు

జిల్లాలో వివిద క్యాటగిరిలో ఉన్న పోస్టుల్లో చాలా వరకు ఖాళీలున్నాయి. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు 49 ఉండగా ప్రస్తుతం 14 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. దీంతో డాక్టర్ పోస్టు ఖాళీలున్న చోట పశువైద్య శాలల్లో వైద్యం చేసే పరిస్థితిలేదు. ఖాళీ పోస్టుల్లో ఇంచార్జీలున్నా వాళ్ల రెగ్యులర్ పోస్టుల్లోనే సరిగా విధులు నిర్వహించట్లేదనే విమర్శలున్నాయి. అదే విధంగా వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ పోస్టులు 10 ఉండగా 3 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పోస్టులు 20 ఉండగా ఒకటి ఖాళీగా ఉంది. లైవ్‌స్టాక్ అసిస్టెంట్స్ పోస్టులు 29 ఉండగా 23 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పశువుల దవాఖానాల్లో పశువులు, గేదెలు, మేకలు, గొర్రెలకు వైద్యం చేసే కింది స్థాయి సిబ్బంది లేరు. అదే విధంగా ఆసుపత్రుల్లో కింది స్థాయిలో దవాఖానా తాళం తీసి ఆఫీస్ పనులు చూడాల్సిన వెటర్నరీ అసిస్టెంట్స్ పోస్టులు కూడా 41 ఉండగా ప్రస్తుతం 11 ఖాళీలున్నాయి.

సమన్వయ లోపం

పశుసంవర్ధక శాఖలో సమన్వ లోపం వల్ల ఎవరికి వారే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న చర్చ ఉంది. గతంలో సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకంలో భారీ ఎత్తున అవినీతి జరిగిందనే ఆరోపణలొచ్చాయి. సబ్సిడీ గొర్రెల పంపిణీ లబ్దిదారుల వివరాలకు సంబంధించిన సమాచారం సక్రమంగా లేదన్న పిర్యాదులతో శాఖాపరమైన విచారణను ఎదుర్కొవాల్సి వచ్చింది. ఫైళ్లను కూడా మాయం చేశారన్న చర్చ నడిచింది. జిల్లా స్థాయి అధికారితో పాటు ఇతర అధికారుల మధ్య సమన్యం లేదంటున్నారు.

ప్రతి ఒక్కరు దైవచింతనతో నడుచుకోవాలి

- బర్ధీపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్

నవతెలంగాణ-ఝరాసంగం



ప్రతి ఒక్కరు దైవచింతనతో నడుచుకోవాలని బర్ధీపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని బర్ధీపూర్ దత్తగిరి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ దైవచింతనతో నడుచుకోవాలన్నారు. ప్రతి నెల ఆశ్రమ ఆవరణలో మృత్యుంజయ హెూమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఒక కాలానికి ఒక ప్రాంతానికి పరిమితమైన మానవుల అభివృద్ధిని కోరుకుంటూ తగిన మార్గాలను బోధించే వాడే గురువు అన్నారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడులు సైతం మానవులేనన్నారు. ఈ కలియుగంలో వీరిని దేవుళ్ళుగా పోల్చి వారికి నిత్య పూజలను అందజేస్తున్నామన్నారు. భారతదేశంలో ఏడు కోట్ల మంది దేవతా మూర్తులు, సత్పురుషులు, సంతులు దర్శనమిస్తున్నారన్నారు.

పోచమ్మ ప్రతిష్ట వారికోత్సవ బోనాలు వేడుకలు

నవతెలంగాణ-మనూర్



మండలంలోని తుమ్నూర్ గ్రామంలో పోచమ్మ ప్రతిష్ట వారికోత్స బోనాల వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆయనకు గ్రామస్థులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బ్రహ్మానందరెడ్డి, దేవరెడ్డి, నాయకులు, విష్ణు వర్ధన్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, అంజిరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ దత్తాచల క్షేత్రం క్షేత్రంలో భక్తుల కిటకిట

హాజరైన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-హత్నూర:



శ్రీ శ్రీ శ్రీ దత్తాక్షల క్షేత్రం వార్షిక బ్రహ్మోత్సవాలు జాతరలో భాగంగా క్షేత్రాధిపతి సభాపతి శర్మ, ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి మహా పాదయాత్ర దత్తాక్షల క్షేత్రం వరకు కొనసాగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై ధ్వజరోహణ, బ్రహ్మోత్సవములు దత్తాత్రేయ స్వామి వారి నామ సంకీర్తన వివిధ కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వావిలాల నరసింహులు, నరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, బైసాని వెంకటేశం గుప్తా, వివిధ గ్రామాల భక్తులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్య తీసుకోవాలి


ఓ బి సి మాజీ జిల్లా కార్యదర్శి బిట్ల మహేష్



నవతెలంగాణ-హత్నూర

మండల పరిధిలోని దౌల్తాబాద్ గ్రామపంచాయతీ కార్యదర్శి పల్లె బాలరాజు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని, అతనిపై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని ఓబీసీ జిల్లా మోర్చా మాజీ కార్యదర్శి బిట్ల మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామ కంఠం పరిధిలో ఇంటి స్థలం ధ్రువ పత్రాలు ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోగా ఆన్లైన్లో తక్కువగా చూపిస్తూ ఒరిజినల్ సర్టిఫికెట్ల ప్రకారం ఆన్లైన్ సర్టిఫికెట్ కావాలంటే లక్షల్లో డిమాండ్ చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఆన్లైన్ లో సరి చేసుకోకుంటే మరో ఐదు సంవత్సరాలు ఆన్లైన్ కాదని అందుకు ఇంటి నిర్మాణం కోసం బ్యాంకు లోన్ కానీ ఇతర ప్రవేట్ సంస్థ నుండి ఎలాంటి లావాదేవీలు జరగబోవని భయభ్రాంతులకు గురిచేస్తూ లక్షల రూపాయలు దండు కుంటున్నారని ఆయన మండిపడ్డారు. దౌల్తాబాద్ గ్రామపంచాయతీ నిధులు సుమారు 18 లక్షల వరకు ఇతర ప్రైవేటు వ్యక్తుల అకౌంట్లోకి డబ్బులు ట్రాన్ఫర్ చేసి వారి సొంత చేక్కులతో మళ్లీ విత్ డ్రాలు చేసి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి బాలరాజుపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు కూడా చేశామన్నారు. పంచాయతీ కార్యదర్శిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పటేల్ శ్రీశైలం, ధనుంజయ గౌడ్, రాజేష్, కుమ్మరి రమేష్, నాగరత్నం గౌడ్, కుమార్ ,తదితరులు పాల్గొన్నారు

ఆర్గానిక్ పంటల గురించి అవగాహన



నవతెలంగాణ-నిజాంపేట

కృషి విజ్ఞాన వ్యవసాయ కేంద్రం తునికి వారి సహకారంతో నిజాంపేట మండలం నస్కల్ గ్రామ నాతి లక్ష్మా గౌడ్ ఆధ్వర్యంలో నస్కల్ స్థానిక ఎల్లమ్మ గుడి వద్ద ఆర్గానిక్ పంటల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు దీనికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా కృషి విజ్ఞాన వ్యవసాయ కేంద్ర చీఫ్ భాగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవుల పేడ, మూత్రంతో వ్యవసాయానికి అన్ని విధాలుగా ఉపయోగపడుతుందన్నారు సేంద్రియ వ్యవసాయం చేయడం వల్ల ఎలాంటి రోగాలు దరి చేరావన్నారు

పెద్దమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-చిన్న శంకరంపేట.



పెద్దమ్మ దేవాలయంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని చందంపేట గ్రామంలో మంగళవారం పెద్దమ్మ దేవాలయ షష్టమ వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ ఎంపీటీసీ శివకుమార్, శంకరంపేట తాజా మాజీ సర్పంచ్ రాజ్ రెడ్డి, స్వామి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత చిత్రాన్ని చిత్రించిన రామకోటి రామరాజు

భగవద్గీత చిత్రాన్ని చిత్రించిన రామకోటి రామరాజు

నవతెలంగాణ-గజ్వేల్



గీత జయంతిని పురస్కరించుకుని కృష్ణ, అర్జునుడు, భగవద్గీత పుస్తకం చిత్రాలను అవాలను ఉపయోగించి అత్యంత అద్భుతంగా చిత్రాన్ని గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు చిత్రించి మంగళవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి భక్తిని చాటుకున్నారు. ఆయన మాట్లాడుతూ గీత మనిషిలోని నిరాశను పోగొట్టి ఆషాజీవిగా మారుస్తుందన్నారు. భగంతుడు స్వయంగా గానం చేయబట్టి అది భగవద్గీత అయిందన్నారు. ...

క్రీడలు జీవితంలో భాగం కావాలి

- జాతీయ స్థాయిలో ఆడితే లక్ష అందిస్తా
- సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా జీవితంలో బాగా కావాలని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అందుకు కృషి చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ మినీ స్టేడియంలో సీఎం కప్ కబడ్డీ, వాలీబాల్ పోటీల క్రీడలను ఆయన ప్రారంభించారు. హుస్నాబాద్, పోతారం కబడ్డీ టీం మ్యాచ్ తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో జాతీయ స్థాయిలో ఆడిన వారికి రూ.లక్ష బహుమానం అందిస్తానన్నారు. ఓడిన క్రీడాకారులు గెలవడానికి ప్రయత్నం చేయాలని, గెలిచిన క్రీడాకారులు గెలుపును నిలుపుకోవాలన్నారు. మానసికంగా ఉత్సాహంగా ఉండాలంటే క్రీడల్లో పాల్గొనాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ తీసుకొస్తుందన్నారు. సౌత్ కొరియా పోయినప్పుడు అక్కడ స్పోర్ట్స్ యూనివర్సిటీ చూసిన అది చిన్న దేశమే అయినా ఒలంపిక్స్‌లో 32 పథకాలు వచ్చాయన్నారు. భవిష్యత్‌లో మన వాళ్ళు ఒలంపిక్స్‌లో రాణించాలంటే ముందు స్టేట్ , నేషనల్ , ఏసీయన్ గేమ్స్ ఆడి అక్కడ గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మెన్ లింగమూర్తి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మెన్ అనిత, సింగిల్ విండో చైర్మెన్ శివయ్య, కౌన్సిలర్లు , హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బంక చందు, ఆర్డీవో రామ్మూర్తి, ఎమ్మార్వో రవీందర్ రెడ్డి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంఈవో మనీల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బసవేశ్వరుడిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

కర్ణాటక ఎమ్మెల్యేను బర్తరఫ్ చేయాలి

రాష్ట్రీయ బసవదల్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ పాటిల్

నవతెలంగాణ-జహీరాబాద్



గురు బసవేశ్వరుడిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కర్ణాటక శాసనసభ్యులు బసవన్న గౌడ్ పాటిల్‌ను తక్షణమే భర్తరఫ్ చేయాలని రాష్ట్రీయ బసవదల్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ పాటిల్ అన్నారు. మంగళవారం స్థానిక అనుభవ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్దతు ఇవ్వకపోతే లింగాయత్ లో గురు బసవేశ్వరుడి మాదిరిగా సముద్రంలో పడి చావాల్సి వస్తుందని అనడం హేయమైన చర్య అని అన్నారు. దేశ విదేశాల్లో గురు బసవేశ్వరుడి సిద్ధాంతాలకు ఆకర్షితులై ఆయన ప్రతిమలను ఏర్పాటు చేస్తున్న తరుణంలో బీజేపీకి చెందిన ఎమ్మెల్యేలు ఈ విధమైన అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఆ పార్టీకి గురు బసవేశ్వరుడిపై ఏమైనా అభిమానం ఉంటే తక్షణమే ఆయన సభ్యత్వాన్ని రద్దుచేసి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమ సమాజ స్థాపన కోసం గురు బసవేశ్వరుడు చేసిన త్యాగం, కృషి ఎనలేనిదని ప్రపంచ దేశాలు గుర్తించాలన్నారు. నాటి నుంచి కూడా ఆర్‌ఎస్‌ఎస్ వాదులు గురు బసవేశ్వరుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారన్నారు. ఇది మంచి పరిణామం కాదని, ఆర్‌ఎస్‌ఎస్ అడుగుజాడల్లో నడుస్తున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యే బసవన్న గౌడ్ పాటిల్ వెంటనే తన పేరు నుంచి బసవను తొలగించుకోవాలన్నారు. లేనిపక్షంలో ప్రజల నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో లింగాయత్ సమాజ్ కార్యదర్శి సుభాష్, నాయకులు అశోక్ చంద్ర, డాక్టర్ బసవరాజ్, డాక్టర్ శరణప్ప, అశోక్ కుమార్, హనుమంతరావు పటేల్, శివరాజ్ పాటిల్, శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిని తనిఖీ చేసిన డాక్టర్ సరస్వతి

నవతెలంగాణ-కల్హేర్,



కుష్టు రహిత సమాజాన్ని సాధించడానికి కుష్టు వ్యాధి నిర్మూలనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని లెప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం ప్రోగ్రాం స్టేట్ మానిటరింగ్ ఇన్చార్జి (ఎల్సిడిసి) డాక్టర్ సరస్వతి అన్నారు. ఆమె మంగళవారం సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన నిజాంపేట పీహెచ్‌సీ కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సంధ్యారాణితో కలిసి తనిఖీ చేశారు. అనంతరం ఆస్పత్రిలో సిబ్బంది హాజరు తీరును రికార్డులను దస్తావేజులను పరిశీలించి ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య ఓపి సేవల తీరును పరిశీలించారు. అనంతరం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కొనసాగుతున్న (ఎల్సిడిసి) లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ కుష్టు వ్యాధిగ్రస్తుల ఇంటింటి సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టేట్ ఎల్సిడిసి డాక్టర్ సరస్వతి మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్మూలనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఒకవేళ కుష్టు వ్యాధి కలిగిన వ్యక్తులు ఎలాంటి భయాందోళన గురి కావద్దని కుష్టు వ్యాధికి సంబంధించిన ఎన్డిటి బహుళ ఔషధ చికిత్సతో ఆరు నెలల నుండి 12 నెలల్లోగా పూర్తిగా నయమవుతుందన్నారు. కుష్టు వ్యాధికి అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా చికిత్స అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సంధ్యారాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రాజేశ్వర్, శేఖర్ రెడ్డి, హెచ్ఎ జట్ల భాస్కర్, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

జనహృదయనేత జన్మదినాన్ని దిగ్విజయం చేయాలి

- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు నాగిరెడ్డి

నవతెలంగాణ-జహీరాబాద్



సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్ గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు నాగిరెడ్డి తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గ ముద్దుబిడ్డ జన ఆకర్షణ నేత సహృదయులైన సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలను జహీరాబాద్ పట్టణంలోని సెట్విన్ కార్యాలయంలో బుధవారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో జహీరాబాద్ నియోజకవర్గంలోని ప్రజలు నాయకులు యువజన నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొని దిగ్విజయం చేయాలన్నారు. సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి జహీరాబాద్ ముద్దుబిడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రాంతంలో కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీని తన భుజస్కంధాలపై వేసుకొని నియోజకవర్గంలో మూడు ఎంపీపీలను జెడ్పీటీసీలను గెలిపించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అధిష్టానం గుర్తించి అంచలంచెలుగా ఎంపీటీసీగా, ఎంపీపీగా నేడు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్‌గా రాష్ట్ర నాయకుడిగా గుర్తింపు తెచ్చుకొని రాష్ట్ర నాయకులు గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సేవలను గుర్తించి రాష్ట్ర సెట్విన్ చైర్మన్‌గా నియమించడం జరిగిందన్నారు. జహీరాబాద్ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ పేదలకు బడుగు బలహీన వర్గాల వారికి ఆపదలో ఆదుకుంటూ ఆపదలో అపద్బాంధవుడిలా ప్రజల మధ్యలో ఉంటూ జహీరాబాద్ అభివృద్ధికి తోడ్పడుతూ ఎన్నో కార్యక్రమాలను శ్రీకారం చుడుతూ జహీరాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి దిశలో నడిపిస్తున్న రాష్ట్ర తెలంగాణ సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి కి జహీరాబాద్‌లో ఘనంగా జరుగుతున్న జన్మదినాన్ని పురస్కరించుకొని లైఫ్ స్టైల్ కాంప్లెక్స్ నందు సెట్విన్ ఆఫీస్ కేక్ కటింగ్ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ హర్షవర్ధన్ రెడ్డి , న్యాల్కల్ జహీరాబాద్ మండల అధ్యక్షులు కిరణ్ గౌడ్, సునీల్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివ సాయి సీనియర్ నాయకులు రాజశేఖర్, అత్తర్ గౌరీ. రాష్ట్ర యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్ల ప్రతాపరెడ్డి , మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడటం ఖాయం

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

నవతెలంగాణ-సంగారెడ్డి



రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని, ఇలాంటి పాలన ఎక్కడ చూడలేదని, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ప్రజలు తిరగబడటం ఖాయమని సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శాసనసభ్యులు చింతా ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజల్లో మెదిలిన తెలంగాణ తల్లి రూపాన్ని మాత్రం మార్చలేరన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారని, తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాదన్నారు. డీసీసీబీ ఉపాధ్యక్షులు పట్నం మాణిక్యం మాట్లాడుతూ సమైక్య పాలకుల కబంధహస్తాల్లో ఉన్న తెలంగాణను విముక్తి చేయడానికి కేసీఆర్ పదవిని తృణపాయంగా వదిలేసి తెలంగాణ సాధనకు కృషి చేశారన్నారు. భావితరాలకు , భవిష్యత్ తరాలకు తెలంగాణ తల్లి దేవతగా కనిపించే విధంగా సీఎం కేసీఆర్ మేధావులను, కవులను, విద్యావంతులను సంప్రదించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ తల్లి విగ్రహంగా మార్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జైపాల్ రెడ్డి, విజేందర్ రెడ్డి, మందుల వరలక్ష్మి, మాజీ జెడ్పిటిసి కొండల్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి, ఆర్. వెంకటేశ్వర్లు, నాగరాజ్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, మల్కాపూర్ శ్రీధర్ రెడ్డి, మోహన్ రెడ్డి, కృష్ణగౌడ్, చక్రపాణి, శ్రవణ్ రెడ్డి, విటల్, కోడూరు రమేష్, రామప్ప, శ్రీధర్ రెడ్డి, నందకిషోర్, విష్ణు, అశ్విన్, రాజు, కసిని శ్రీకాంత్, ఎర్రోళ్ల చిన్న శ్రీకాంత్, రాజేందర్ నాయక్, మోహన్, షకీల్, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయమంటే అక్రమ అరెస్టులా

కార్మికుల సమస్యలు ప్రభుత్వానికి పట్టదా

అక్రమ అరెస్టుల పట్ల సీఐటీయూ ఖండన

నవతెలంగాణ-సంగారెడ్డి



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని శాంతియుతంగా ధర్నాకు వెళ్తున్న ఆశ వర్కర్లను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం దారుణమని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి అన్నారు. సోమవారం అర్ధరాత్రి ఇండ్ల దగ్గరకు వచ్చి డోర్స్ కొట్టి నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడం అంటే కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు ఇదేనేమోనని అనిపిస్తుందన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో ఆశ, వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని కోరితే రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత అర్ధరాత్రి కార్మికుల ఇళ్లల్లో వెళ్లి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం చాలా దారుణమన్నారు. ఇలాంటి అరెస్టులతో భయపడే ప్రసక్తి లేదన్నారు. ఆశ వర్ధలకు పారితోషికం వద్దని, ఫిక్స్ వేతనం రూ.18 వేలు అమలు చేయాలన్నారు. 15 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కెసిఆర్ పదేళ్ల పరిపాలన నిర్బంధాలతోని సాగిందని అందుకే ప్రజలు బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగ కార్మికుల పక్షపాతిగా వ్యవహరించాలని కోరారు. వారి శ్రమకు తగ్గ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన కార్మికులను భేషరతుగా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి భాష

నవతెలంగాణ-సంగారెడ్డి



అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి భాష స్పష్టం చేశారు. జాతీయ, రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, వేముల రామకృష్ణల పిలుపు మేరకు మంగళవారం ఆర్డిఓ కార్యాలయం ముందు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి భాష ఆధ్వర్యంలో సంగారెడ్డి ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా చేస్తున్న వారిని పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సాయి భాష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ రిలీజ్ చేయకుండా, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. పక్క రాష్ట్రాల్లో రూ.20 వేలు, రూ.15 వేల స్కాలర్షిప్ ఇస్తున్నారన్నారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో కేవలం రూ.5500 ఇవ్వడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో స్కాలర్షిప్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గౌండ్ల ప్రదీప్ గౌడ్, శ్రీ వర్ధన్ గౌడ్, కసినిమని, ప్రవీణ్ చింటూ, హరి ప్రసాద్, రోహిత్ గౌడ్ నాని, మ్యడ్ శివ, శ్యామ్ , పవన్,తది తరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



నవతెలంగాణ-చిలిపిచేడ్

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిలిపిచేడ్ మండలం జగ్గంపేటలో చోటుచేసుకుంది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జగ్గంపేట గ్రామానికి చెందిన రైతు నాగనోల్ల పోచయ్య (50) ఇల్లుకట్టి అప్పులు చేశాడని, అప్పు తీర్చే మార్గం కనబడక తీవ్ర మనస్థాపం చెంది సోమవారం బయటికి వెళ్తున్న అని చెప్పి బయటకు వెళ్ళిపోయాడు. ఇంటికి రాకపోవడంతో ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో కుటుంబ సభ్యులు వెతకగా పోచయ్య తమ్ముడు శ్రీను పొలంలో పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడు. చిలిపిచెడ్ ఎస్సై నర్సింలు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం కోసం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య నాగనోళ్ల శేకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కొడెకల్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం



నవతెలంగాణ-జోగిపేట

ఆందోల్ మండలంలోని కొడెకల్ గ్రామంలో మంగళవారం పశుగణాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ అద్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాడి పశువులకు గర్భకోశ చికిత్సలు, సాధారణ చికిత్సలు, లేగదూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. ఈ కార్యక్రమములో పశుగణాభివృద్ధి ఉమ్మడి మెదక్ జిల్లా ఈవో డాక్టర్.రాంజీ మాట్లాడుతూ రైతులు పాడి పశువులకు లింగ నిర్ధారణ జరిగిన వీర్యాన్ని వేయించుకోవాలని, దీని వలన 95% ఆడ దూడలు జన్మిస్తాయని చెప్పారు. ఆందోల్ మండలం పశు వైద్యాధికారి డా.విహరికా మాట్లాడుతూ పశువులకు సకాలంలో ఎద లక్షణాలు గుర్తించి ఎద సూదులు వేయించుకోవాలన్నారు. అలాగే దూడలకు సకాలంలో నట్టల నివారణ మందులు తాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్ వైజర్ సి. అర్జునయ్య, విఏ. అనీషాబేగం, గోపాల మిత్రులు, కె.ఆర్.ప్రభు, నాగరాజు, ఓఎస్. ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

17న ధర్మాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు పిఆర్సి కమిటీ ప్రకటన చేయాలని, అన్ని రకాల బిల్లులను చెల్లించాలని తపస్ రాష్ట్ర సహకోశాధికారి భాస్కర్ దేశ్ డిమాండ్ చేశారు. సహస్యల సాధనకు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈ నెల 17న జరిగే ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్మాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని కోరారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో ధర్మగ్రహ దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నా ఉద్యోగ ఉపాధ్యాయుల, పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడం దారుణమన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా నాలుగు డిఏలో పెండింగ్లో ఉంచడం ఉద్యోగుల , జమ చేసుకున్న డబ్బులు జిపిఎఫ్‌టీఎస్ జిఎల్ఐ లోన్ కోసం అప్లై చేసుకుని డబ్బులు కూడా విడుదల చేయకపోవడం తగదన్నారు. తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దత్తాత్రి అడివప్ప రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి నరసింహారెడ్డి జిల్లా బాధ్యులు నర్సింలు రాములు, సుధాకర్,మల్లేష్, తుకారం ప్రవీణ లత, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నరేష్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన తన్వీర్



నవతెలంగాణ-జహీరాబాద్

యువతపైనే పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉందని మాజీ టీజీ ఐడిసి చైర్మన్ అన్నారు. మంగళవారం యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా నరేష్ గౌడ్ బృందంతో జహీరాబాద్ పట్టణంలోని మొహమ్మద్ తన్వీర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరేష్ గౌడ్ సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా వారికి వారి బృందానికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ మొహమ్మద్ కుతుబుద్దీన్ తాజుద్దీన్, జహంగీర్, రాములు నేత, మోతిరాం తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-మనూర్

సీఎం కప్ క్రీడలు మంగళవారం ప్రారంభం అయ్యాయి. నాగల్‌గిద్దా మండల ఉన్నత పాఠశాల యందు మండలం స్పెషల్ ఆఫీసర్ బలరాం, ఎపిడిఓ మహేష్ రావ్, తహసీల్దార్ శివశంకర్‌లు క్రీడలను ప్రారంభించారు. గ్రామస్థాయిలో గెలుపొందిన వారు మండల స్థాయిలో ఆడుతారని, మండలం స్థాయిలో గెలుపొందిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేస్తారని వారు తెలిపారు. ప్రతి గ్రామంలో ఆటల పోటీలు నిర్వహించాలని పేర్కొన్నారు.

కుష్టు వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్



ఎల్సీడీసీ రాష్ట్ర సన్నాయికర్త సరస్వతి, డిప్యూటీ డీఎంహెచ్ఓ సంధ్యారాణిలు మంగళవారం నిజాంపేట్ గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైకో బ్యాక్టీరియా లెప్రే అనే బ్యాక్టీరియా వలన కుష్టు వ్యాధి వస్తుందని, ఈ వ్యాధి నరాలకు చర్మానికి సోకుతుందన్నారు. ఈ వ్యాధి మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల వరకు లక్షణాలు కనబడతాయని, ఈ వ్యాధి ఎవరికైనా రావచ్చన్నారు. ఈ వ్యాధిని యుడిటి చికిత్స ద్వారా 12 నెలల్లో నయం చేయొచ్చన్నారు. కుష్టు వ్యాధి మచ్చలు సహజ చర్మ రంగు కంటే తక్కువ లేదా రాగి రంగు కలిగి ఉంటాయి మచ్చపై స్పర్శ ఉండదన్నారు. చర్మంపై ఏ రకమైన మచ్చలు ఉన్నా దగ్గర్లోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి డాక్టర్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రాజేశ్వర్ డిపిఎంఓ శేఖర్ రెడ్డి, క్లస్టర్ అధికారి భాస్కర్, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



జాతీయ మెగా లోక్-అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా పోలీసు అధికారుల తో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 14వ తేది వరకు జరుగుతున్న జాతీయ మెగా లోక్-అదాలత్‌ను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా నమోదైన, రాజీ పడటానికి అవకాశం ఉన్న, అన్ని కేసులలో ఇరు వర్గాలు రాజీ పడేలా చూడాలని ఎస్పీ తెలిపారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశమని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ లో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, డియస్పి వేణుగోపాల్ రెడ్డి, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

నవతెలంగాణ-హత్నూర



మండలంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం పాలు, పంచామృతంతో ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు అభిషేకం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి ఎందరో ఆత్మబలిదానాలను చేస్తే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. కేసీఆర్ ఆమరణ దీక్ష చేస్తే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తలొగ్గి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం కాకుండా కాంగ్రెస్ తల్లి విగ్రహం పెట్టడమేంటని కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి, చంద్ర గౌడ్, నయీం ఉద్దీన్, జగదీష్ ,అమర్ సింగ్,రమేష్ గౌడ్ , బాబ్యానాయక్ , సంతోష్ రమణ గౌడ్ ,శేకర్, రామా గౌడ్ , మాజీ ఎంపీపీలు వావిలాల పాల్గొన్నారు.

స్త్రీ శక్తి ఆరోగ్య సమస్యలపై కూడా దృష్టి సారించాలి

- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

స్త్రీ శక్తి అన్ని రంగాలలో రాణిస్తున్న తరుణంలో తమ ఆరోగ్య సమస్యలపై కూడా దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. మంగళవారం యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పోలీసు మహిళా అధికారులు, సిబ్బందికి మహిళల ఆరోగ్య సంబంధిత సమస్యలపై ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ మహిళా శక్తి అన్ని రంగాలలో మగ వారితో సమానంగా విధులు నిర్వహిస్తూ, ఉద్యోగ, కుటుంబ పరిస్థితులరిత్యా పని ఒత్తిడికి లోనవుతూ.. మానసికంగా, శారీరకంగా వివిధ రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడం జరుగుందన్నారు. ఇంట్లో మహిళా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మహిళలు తమ ఆరోగ్య విషయమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం డా.అనూష రావ్ మాట్లాడుతూ ఒత్తిడిని అదిగమించడానికి యోగా, వ్యాయామం, వంటివి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, పోలీసు డాక్టర్ జ్యోతి, జిల్లా పోలీసు శాఖకు చెందిన మహిళా అధికారులు, సిబ్బంది మరియు సిబ్బంది కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీమా ఇన్ఫ్రా కంపెనీలో ప్రమాదం ఒకరు మృతి

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట మండల పరిధిలోని కోనాపూర్ గ్రామ సమీపంలో గల భీమ ఇన్ఫ్రా కంపెనీలో ప్రమాదవశాత్తు హైడ్రాలిక్ మిషన్ తలపై పడి కృష్ణ అనే ఉద్యోగి అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- సీఐటీయూ మండల కార్యదర్శి నాగభూషణం



నవతెలంగాణ-చౌటకూర్

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సీఐటీయూ మండల కార్యదర్శి నాగభూషణం పేర్కొన్నారు. మండలంలోని ఆశా వర్కర్లు చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళుతుండగా వారిని పోలీసులు అడ్డుకొని పుల్కల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయమంటే అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరని, ప్రభుత్వం తెలుసుకోవాలన్నారు. కనీస వేతనం రూ.18 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా ధర్నాకు వెళ్తున్న ఆశ వర్కర్లను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం సమంజసం కాదన్నారు. మంగళవారం ఉదయాన్నే ఇండ్ల వద్దకు వచ్చి డోర్స్ కొట్టి నాయకులను, ఆశా కార్యకర్తలను పోలీస్ స్టేషన్‌లకు తీసుకుపోవడం చాలా దారుణమన్నారు. ఇలాంటి అరెస్టులతో భయపడే ప్రసక్తి లేదన్నారు. కేసీఆర్ పదేళ్ల పరిపాలనలో నిర్బంధాలతోనే సాగిందని అందుకే ప్రజలు బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగ, కార్మికుల పక్షపాతిగా ఉండాలని కోరారు. అరెస్ట్ అయిన కార్మికులను బేషరతుగా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని నాగభూషణం హెచ్చరించారు.

ఆశ వర్కర్ల అక్రమ అరెస్టు పట్ల ఖండన

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్



ఆశ వర్కర్ల అక్రమ అరెస్టును పట్ల ఖండన సీఐటీయూ డివిజన్ నాయకులు సతీష్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర కమిటిలో పిలుపులో భాగంగా మంగళవారం హైదరాబాద్‌కు తరలివెళ్తున్న ఆశావర్కర్లను అకక్రమంగా అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. ఆశ వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న లేప్రసి డబ్బులు, కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడక ముందు ఆశ వర్కర్లు సమ్మె చేస్తుండగా వచ్చి తమ ప్రభుత్వం ఏర్పడితే ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని, అధికారంలోకి రాగానే గాలికి వదిలేసిన పరిస్థితి ఉన్నదన్నారు. ఇప్పటికైనా ఆశవర్కర్లకు పెండింగ్లో ఉన్న లెప్రసి డబ్బులు వెంటనే చెల్లించాలని, కనీస వేతనం రూ. 18 వేలకు పెంచాలని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శివరాజ్, జాన్సన్, శేకప్ప, రవి తదితరులు పాల్గొన్నారు.

పోరాటయోధుడు పండుగ సాయన్న

- ఆయన స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం
- చిట్కుల్లో ఘనంగా పండుగ సాయన్న వర్థంతి
- నీలం మధు ముదిరాజ్



నవతెలంగాణ-పటాన్ చెరు

నిజాం రజాకర్లకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజల కడుపు నింపిన పోరాటయోధుడు పండగ సాయన్న అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. పండగ సాయన్న వర్థంతిని పురస్కరించుకొని మండలంలోని చిట్కుల్లోని మత్స్యభవనంలో సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదని భూస్వాముల నుంచి ఆహార ధాన్యాలు దోచి పేద ప్రజల కడుపు నింపిన మహనీయుడని కొనియాడారు. ఆకలితో అల్లాడుతున్న గ్రామాలలో పండగ సాయన్న అడుగు పెడితే వారి కడుపు నింపి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిన ఘనత వల్లే సాయన్నకు పండగ సాయన్న అని పేరు వచ్చిందన్నారు. ముదిరాజ్ కులంలో పుట్టిన ఈ మహనీయుడు బంధుక్ ఎత్తి రజాకర్ల అన్యాయాలను ఎదిరించి ఎదురొడ్డి బహుజనులకు అండగా నిలిచాడని గుర్తు చేశారు. అలాంటి మహావీరుడు స్ఫూర్తితో భవిష్యత్తు తరాలు పోరాటాన్ని అలవర్చుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ఆదేశాల మేరకు పట్టణంలోని భవాని మందిర్ కూడలి వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి, తన మోస పూరిత హామీలతో అధికారంలోకి వచ్చాక కూడా తన ప్రవర్తన మారటం లేదన్నారు. నాడు సోనియా గాంధీని బలి దేవత అని నేడు సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు చేయడానికి సిగ్గు అనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహంలోని బతుకమ్మను తొలగించి యావత్ తెలంగాణ మహిళల మనోభావాలను దెబ్బతీస్తూ, మహిళల అభివృద్ధికి కృషి చేస్తున్నామనడం ఎంతవరకు సమంజసమన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకోవాలని, వాటిని మార్చి చరిత్రని మార్చాలనుకో వటం మూర్ఖత్వమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్, మాచునూర్ వెంకటేశం, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మహమ్మద్ యాకూబ్, బండి మోహన్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వార్డు అధ్యక్షులు, బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితోనే క్రీడలు ఆడాలి













నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శరీర దృఢత్వాన్ని, ఆరోగ్యాన్ని ఇస్తుందని ఆర్డిఓ అశోక చక్రవర్తి అన్నారు. మంగళవారం పురపాలక సంఘ ఆధ్వర్యంలో తహశీల్ మైదానంలో మంగళవారం సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు క్రీడలలో రాణించాలన్న ఉద్దేశంతో సీఎం కప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్నిస్తుందని, విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, మునిసిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, కౌన్సిలర్లు, కమీషనర్ జగ్జీవన్, పి.ఈ.టిలు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఝరాసంగం

శరీర దారుఢ్యతకు క్రీడలు ఎంతో దోహదపడతాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతరావు పాటిల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఝరాసంగం మోడల్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ క్రీడోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. మండల స్థాయిలో రాణించిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఎంపిక నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి లలిత కుమారి, ఎంపిడివో సుధాకర్, ఏపివో రాజ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఆయ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- జోగిపేట

చదువుతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితోనే క్రీడలను ఆడాలని జోగిపేట ఆర్డీవో పాండు అన్నారు. గ్రామ స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు మండల స్థాయిలో క్రీడా పోటీలను మంగళవారం నిర్వహించారు. సీఎం కప్-2024 మండల స్థాయి క్రీడాపోటీలను మంగళవారం జోగిపేటలోని ఎన్టీఆర్ స్టేడియంలో ప్రారంభించారు. ఈ క్రీడా పోటీల్లో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలను ఈ నెల 12వ తేదీ వరకు నిర్వహించేందుకు మైదానంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేన న్నారు. విద్యార్థి దశ నుంచి క్రీడలపై ఆసక్తిని పెంచుకో వాలన్నారు. క్రీడల వలన దేహదారుఢ్యం పెంపొందు తుందని, మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఆరోగ్యంగా ఉంటారని వారన్నారు. అనంతరం క్రీడాకారులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ క్రీడల్లో భాగంగా మంగళవారం కబడ్డీ, ఖోఖో పోటీలను నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, కమిషనర్ తిరుపతి, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్‌కుమార్, మండల స్పెషల్ ఆఫీసర్ గీతా, ఎంపీడీవో రాజేష్ కుమార్, ఎంఈవో కృష్ణ, తహశీల్దార్ విష్ణుసాగర్, ఎంపీవో సోమ నారాయణ, ఎంపీడీవో సూపరిండెంట్ అశోక్, పీఈటీ వీబీ. శ్రీనివాస్‌లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వట్‌పల్లి

ఉమ్మడి మెదక్ జిల్లాలోని అల్లాదుర్గం మర్వెళ్ళి ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. అల్లాదుర్గంలో వట్పల్లి ఏఎంసి చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి ఈ క్రీడలను ప్రారంభించగా మర్వెళ్ళిలో ఎంపీడీవో శశి ప్రభ, మండల విద్యాధికారి గోవిందరెడ్డిలు ప్రారంభించారు ఇంతకుముందు ఇదే నెల 7, 8 తేదీలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మండల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించి, ఇందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయనున్నారు. కబడ్డీ, ఫుట్బాల్, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలు 10, 11, 12 తేదీలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాలలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జహీరాబాద్

యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతోపాటు సోదర భావాన్ని పెంపొందించేందుకే ప్రభుత్వం క్రీడా పోటీలను నిర్వహిస్తుందని మండల ప్రత్యేక అధికారి బిక్షపతి తెలిపారు. మంగళవారం పట్టణంలోని రంజాన్‌లో మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో నిర్వహించిన ఆట పోటీల్లో నైపుణ్యాన్ని కనపర్చిన వారికి మండల స్థాయికి ఎంపిక చేశామని, అనంతరం జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్ రెడ్డి, ఎంఆర్ఓ రవీందర్, ఎంఈఓ బసవరాజు, పీడీలు పాల్గొన్నారు.


నవతెలంగాణ-చౌటకూర్

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తుందని ఎంపీడీవో ఆనంద్ మేరీ తెలిపారు. మండల స్థాయి క్రీడలను సుల్తాన్ పూర్ జేఎన్టీయూ కళాశాలలో మంగళవారం చౌటకూర్ మండల తహసిల్దార్ కిరణ్ కుమార్ క్రీడలను ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే క్రీడల్లో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నరసింహ, ఆర్ ఐ రాజు ,పీఈటీలు గాండ్ల రాజు, నాగేష్, ఫిజికల్ డైరెక్టర్ త్రిశూల్, ఎం పి ఓ శ్రీకాంత్ గౌడ్ చౌటకూర్ పంచాయతీ కార్యదర్శి సందీప్ గౌడ్,పావని,వేణు, శ్రీకాంత్,క్రీడాకారులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- మంత్రి కోమటిరెడ్డిని కోరిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు నియోజకవర్గంలో రహదారులను విస్తరించడంతోపాటు, మరమ్మత్తు పనులకు నిధులు కేటాయించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డిని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని మంత్రి నివాసంలో కలిసి, వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు రోడ్ల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకమైన పరిశ్రమలు ఉండటంతో పాటు ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండటంతో రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని,దీంతో వివిధ కాలనీల ప్రజలు, ఈ ప్రాంతంలో ఉన్న ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నా రని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. పటాన్‌చెరు నుంచి శంకర్ పల్లి వరకు ఉన్న డబుల్ లైన్ రోడ్డును నాలుగు లైన్లుగా విస్తరించాలని, ఇందు కోసం రూ.84 కోట్లు కేటాయించాలని కోరారు. పటాన్‌చెరు నుండి ఇంద్రేశం, పెద్ద కంజర్ల మీదుగా బేగంపేట వరకు రహదారి విస్తరణకు రూ.56 కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థన పట్ల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సానుకూలంగా స్పందించి, అతి త్వరలో రహదారుల అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తులు, విస్తరణ విషయంలో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతుందని మంత్రి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

టీఎస్ యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ఎన్నిక











నవతెలంగాణ-సంగారెడ్డి : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) సంగారెడ్డి జిల్లా 6వ మహాసభలు ఘనంగా జరిగాయని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి అశోక్ సాయిలు అన్నారు. మంగళవారం టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నారాయణఖేడ్‌లో సంఘం ప్రతినిధుల సభ నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకుమని తెలిపారు. ఎన్నికల అధికారిగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, పరిశీలకులుగా రాష్ట్ర కోశాధికారి టి. లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞాన మంజరి వ్యవహరించి నూతన కమిటీని ఎన్నుకున్నారని తెలిపారు. అధ్యక్షులుగా కే.అశోక్, ప్రధాన కార్యదర్శి బి .సాయిలు, ఉపాధ్యక్షులు ఎం. సువర్ణ, జే.కాశీనాథ్,కోశాధికారి పి .శ్రీనివాసరావులు, కార్యదర్శులుగా ఎం. అమరేశ్వరి,ఎం. శామయ్య, బి. సాయి తేజ,బి. అరుణ శ్రీ, బి.యేషప్ప, కే.కృష్ణమూర్తి,ఎండి. సంయుద్దీన్,ఎం.నరసయ్య, ఏ.జగన్మోహన్, ఎం.నరేష్, ఏ.కృష్ణకుమారి, వి.అనురాధ,సిహెచ్. విట్టల్, ఆర్.సింహాచలంలతో పాటు జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా పలు తీర్మానాలను ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపించామని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-జహీరాబాద్

బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు 11 కె.వి అల్లిపూర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని అసిస్టెంట్ ఇంజనీర్ నాగరాజు తెలిపారు. ఆదర్శనగర్ కాలనీ, దత్తగిరి కాలనీ.అల్లిపూర్ విలేజ్ మొత్తం, కాంతారెడ్డి కాలనీ, సాయిరాం నగర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఆయా ప్రాంతాల్లో ఉన్న వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఓటర్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలపాలి



నవతెలంగాణ-మెదక్

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందిన పోలింగ్ స్టేషన్లపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12వ తేదీలోపు సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో తెలియజేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజు తెలిపారు. మంగళవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ఆయన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీన జిల్లాలో అన్ని మండలాలు, గ్రామపంచాయతీలోఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ పోలీస్ స్టేషన్లను రూపొందించడం జరిగిందన్నారు. 4210 పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితా రూపొందించామని ఈ జాబితాపై ఎవరైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 తేదీలోగా తెలపాలని రాజకీయ పార్టీల 11 గంటలకు సమావేశం ఉంటుందన్నారు. అభ్యంతరాలపై 13వ తేదీన పరిష్కరించడం జరుగుతుందన్నారు. 17వ తేదీన అన్ని మండలాలు గ్రామపంచాయతీలలో జాబితా ఉంటుందన్నారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో డిపిఓ యాదయ్యలు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యాన్ని సాధించాలి

తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-మనోహరాబాద్



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా నైపుణ్యాన్ని సాధించాలని మనోహరాబాద్ తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు సూచించారు. విజయోత్సవంలో భాగంగా జెఎంజె స్కూల్ మనోహరాబాద్‌లో సిఎం కప్ ఆటల పోటీలు మండలంలోని పాఠశాలల విద్యార్థులతో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో నైపుణ్యాన్ని సాధించి మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎదిగి మండలానికి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ లక్ష్మీ నర్సింలు పిఈటిలు పాల్గొన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లేబర్ కార్డు రెన్యూవల్ చేసుకోవాలి



నవతెలంగాణ మెదక్

మెదక్ జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులందరూ లేబర్ కార్డు రెన్యూవల్ చేసుకోవాలని వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ ఆకుల బిక్షపతి కోరారు. ప్రమాదవశాత్తు మరణిస్తే కుటుంబానికి ఎంతో కొంత మేలు జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. కార్డులు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆశా వర్కర్ల ముందస్తు అరెస్ట్



నవతెలంగాణ-మనోహరాబాద్

ఆశ వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలను పెంచాలని ఆశా వర్కర్లు డిమాండ్ చేశారు. వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు వెళ్తున్న ఆశా వర్కర్లను మనోహరాబాద్ పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తు అరెస్టులు చేయడం దారుణమన్నారు. ఆశా వర్కర్లకు వెంటనే వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శారద, స్రవంతి, వరలక్ష్మి, రమాదేవి, ఎల్లమ్మ, ఇందిరా, స్వరూప, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూల్ కులాల హాస్టల్ తనిఖీ చేసిన జిల్లా అధికారి

నవతెలంగాణ-చిన్న శంకరంపేట.



చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను మంగళవారం మెదక్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శశికళ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన భవనాన్ని పరిశీలించి, భవనానికి సంబంధించిన నివేదికను పై అధికారులకు పంపుతామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. హాస్టల్ వార్డెన్ లింగేశ్వర్ విద్యార్థులు ఉన్నారు.

కూచారం గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



నవతెలంగాణ-మనోహరాబాద్

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపం మార్చి ఏర్పాటు చేయడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని విగ్రహాన్ని మార్చడాన్ని బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు కూచారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పురం రవి ముదిరాజ్ మాజీ ఎంపిటిసిలు వెంకట్ గౌడ్, వెంకటేష్ కూచారం సీనియర్ నాయకులు ఉదయ్ రంజాన్ గౌడ్ లతో కలిసి పాలాభిషేకం చేసి, పూలదండలు వేసి కొత్త విగ్రహం ఏర్పాటును తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆనాడు ఎందరో పెద్దలు కలిసి ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కొత్త విగ్రహం ఏర్పాటు చేశారన్నారు. ప్రజలకు ఆరు గ్యారంటీల హామీలు ఇచ్చి, ఆర గ్యారంటీ మాత్రమే అమలు చేసి, మిగతా గ్యారంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్సవాలు నిర్వహించడాన్ని ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నారని తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను హామీలు చేయాలన్నారు. రైతు భరోసా, యువ వికాసం, పెన్షన్లు, మహిళలకు రూ.2500లు, రేషన్ కార్డులు ప్రజలకు వెంటనే ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీరామ్, నాగరాజు, క్రిష్ణ, రాజు గౌడ్, ప్రేమ్,రాజు నాయక్, రమేశ్ ముదిరాజ్, నరేష్ గౌడ్,సుధాకర్, మురళి, శంకర్ పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి ఆడపిల్లకు వరం

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ గొల్ల అంజయ్య

నవతెలంగాణ-రాయికోడ్



కళ్యాణ లక్ష్మి ఆడపిల్లకు వరమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ గొల్ల అంజయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల అనుసారం మండలంలోని కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్, సిఎంఆర్ చెక్కుల ను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. అనంతరం రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాలలో సీఎం కప్పు 2024 క్రీడలను ప్రారంభించారు. గ్రామాలలో విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగదీష్, మండల తహశీల్దార్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ వినయ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింలు, మండల మండల యువత అధ్యక్షులు ప్రభాకర్, తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, రాజు గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమరయ్య భవన ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి



- జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు బూరుగడ్డ నాగేష్

నవతెలంగాణ-జోగిపేట

హైదరాబాద్‌లోని కోకాపేట ప్రాంతంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన దొడ్డి కొమరయ్య భవనాన్ని ఈనెల 14న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు, షప్పర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ రాష్ట్ర అధ్యక్షులు బూరగడ్డ నగేష్ కురుమ తెలిపారు. మంగళవారం జోగిపేట మున్సిపల్ పట్టణంలోని మల్లన్న కాలనీ మల్లికార్జున ఆలయం వద్ద కురుమ సంఘం సభ్యులతో కలిసి భవన ప్రారంభోత్సవానికి సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బూరగడ్డ నాగేష్ కురుమ మాట్లాడుతూ కురుమ యూత్ సభ్యుల సంక్షేమం కోసం కురుమ సంఘం భవనాన్ని సకల హంగులతో నిర్మించారన్నారు. చదువు కోసం వెళ్లిన కురుమ సభ్యులకు ఈ భవనంలో వసతి సదుపాయాలు కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కర్ణాటక సీఎం సిద్ధ రామయ్య, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. అందోల్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కురుమ సంఘం సభ్యులు ఈ ప్రారంభోత్సవానికి తరలిరావాలని ఆయన కోరారు. మండలానికి 2 వేల మంది చొప్పున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మున్సిపల్ చైర్మన్, కురుమ సంఘం గౌరవ అధ్యక్షులు గూడెం మల్లయ్య, జిల్లా బీసీ యూత్ అధ్యక్షులు గోరుగంటి రమేష్ కుమార్, బీసీ నియోజకవర్గ అధ్యక్షులు లాడే భాయి, కురుమ సంఘం సభ్యులు నవాబ్ గారి భూమయ్య,, రాములు, సంగమేశ్వర్, గొర్లకాడి వెంకటేశం, మల్లేశం, బాలు, బిర్ల శంకర్, కేఆర్.ప్రభు, విట్టల్, మల్లేశం, శ్రీశైలం, కృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు

చేతి గుర్తుకోసమే తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చారు



- రజాకార్ల పాలన తరాహలో కాంగ్రెస్ పాలన
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్ టౌన్

చేతి గుర్తుకోసమే తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చారని, రజాకార్ల పాలన తరాహలో తెలంగాణలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డిలు ఆరోపించారు. బిఆర్ఎస్ కార్యాలయంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి, కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కలసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి విషయంలో పోటీ పడాలి తప్ప విగ్రహాలు మార్చడంలో కాదన్నారు. 14 సంవత్సరాల తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన బతుకమ్మను తీసేసి కేవలం చెయ్యి గుర్తు కోసమే తెలంగాణ అస్తిత్వమైన బతుకమ్మ, కిరీటం తీసేసి విగ్రహన్ని మార్చారన్నారు. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన బతుకమ్మ ఆనవాలు లేకుండా చేశారని ఆరోపించారు. రజాకార్ల పాలన ఉద్యమ సమయంలో కూడా ఇలాంటి పరిస్థితి లేదన్నారు. తెలంగాణ తల్లి దైవ స్వరూపినిగా, శక్తి స్వరూపిణిగా తీర్చిదిద్ది చర్చల తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆమోదం పొందిందన్నారు. చిన్న చిన్న గ్రామాలకు చెందిన వాళ్లు వివిధ సంఘాలకు చెందిన వాళు చందాలు వేసుకుని తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి కోసం తీసుకొచ్చిన జివోను అంగీకరించడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరన్నారు. రాబోవు కాలంలో 14 సంవత్సరాల పాటు ఉద్యమానికి స్ఫూర్తిని చ్చిన తెలంగాణ తల్లి విగ్రహా నికి ప్రజలు మమేకమై ఉం టారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశా కార్యకర్తలు సమగ్ర శిక్ష ఉద్యోగులు రోడ్డె క్కారని ఆరోపించారు. రైతులను నిండా మంచుతూ ఇప్పటివరకు రైతుబంధు ఇవ్వలేదు అన్నారు.విగ్రహాలు మార్చ డంలో ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీలపై దృష్టి సారించి ప్రజలకు మేలు చేయాలని కోరారు. తెలంగాణ తల్లి అంటే కేవలం ఒక పార్టీకి ఒక వ్యక్తికి సంస్థకు సంబంధించింది కాదు. మొత్తం సమస్త తెలంగాణ జాతిని జాగృత పరిచిన తల్లి తెలంగాణ తల్లి అన్నారు. ఈ ప్రభుత్వం వ్యవహారం ఎలా ఉందంటే బతుకమ్మ చీరెలు వద్దు బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు వద్దు అసలు బతుకమ్మనే కనపడొద్దు అన్నట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రానున్న రోజుల్లో తెలంగాణ కనబడవద్దు అవసరమైతే తెలంగాణను మాయం చేయాలనే కుట్ర కనబడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ కో కన్వీనర్లు లింగ రెడ్డి, కృష్ణ గౌడ్, జుబెర్ అహ్మద్, కౌన్సిలర్ లు భీమరి కిషోర్ కుమార్, ఆర్కే శ్రీనివాస్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం .అంజ గౌడ్, నాయకులు ప్రభు రెడ్డి, మాయ మల్లేశం, కిష్టయ్య,ఆంజనేయులు రాజు, సంగ శ్రీకాంత్, సాంబశివ రావు, ఎలక్షన్ రెడ్డి, ప్రభాకర్, సాప సాయిలు, యాదగిరి, శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, మహమ్మద్, మోహన్ రాథోడ్, గట్టేష్, రుక్మాచారి, రంజిత్, కిరణ్, దశరథం, అమీర్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

స్థానికంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేయలేం

నవతెలంగాణ-మెదక్ టౌన్



ఇందిరమ్మ ఇండ్ల సర్వేను అదే గ్రామంలో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు చేయలేరని పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధులు తెలిపారు. సర్వేను స్థానికంగా నిర్వహిస్తే సమస్యలు తెలెత్తే ప్రమాదం ఉందని, కావున పంచాయతీ కార్యదర్శులు పక్క గ్రామాల్లో సర్వే చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ మేరకు జిల్లా అనతపు కలెక్టర్ నాగేష్‌కు, జిల్లా పంచాయతి అధికారి యాదయ్యలతో పాటు ఎంపీడీఓలకు వినతిపత్రాలు అందజేశామన్నారు. సర్వే చేసేందుకుగాను గౌరవ వేతనం ఇవ్వాలని, సెలవు రోజులలో సర్వేల నుంచి మినహాయింపు ఇవ్వాలని వారు అధికారులను విజ్ఞప్తి చేశారు గ్రామ పంచాయతీ పనులతో పాటు ఇతర శాఖల పనులు చేస్తున్నప్పటికీ ఎలాంటి గుర్తింపు ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. గ్రామ పంచాయతీలలో నిధులు లేక, జారీ చేసిన చెక్కులు పాస్ కాక కార్యదర్శులు ఇబ్బందిని ఎదుర్కొంటున్నారన్నారు. అప్పులు చేసి మరీ గ్రామ పంచాయతీలను నడిపిస్తున్నారని ఇకనైనా నిధులు విడుదలయ్యేలా చూడాలని కోరారు.. ఈ కార్యక్రమంలో టిపిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు..

మండల స్థాయి క్రీడలు ప్రారంభం









నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రజా పాలనలో భాగంగా మండల స్థాయి సీఎం కప్ 2024 క్రీడా పోటీలను మండల పరిధిలోని నందిగామ గ్రామంలోని గుడ్ షెపర్డ్ పాఠశాలలో మంగళవారం ప్రారంభించారు. క్రీడాకారుల చేత జ్యోతి ప్రజ్వలన చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని పాఠశాలల్లోని బాలుర బాలికల. ఆటల పోటీలను నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, కోకో లాంటి ఆటలను ఆడించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ యాదగిరి రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఇమాద్,ఎంపీ ఓ ప్రవీణ్ కుమార్, పిడి ప్రవీణ్, సూపరిండెంట్ వినయ్ రెడ్డి, గుడ్ షెపర్డ్ ప్రిన్సిపాల్ వందన జ్యోతి, పిఈటి లింగం, రమేష్. ఉపాధ్యాయులు రమేష్ బాబు, ఉమ్లా నాయక్, సాగరిక, శ్రీకాంత్, నవీన్, రత్నాకర్, కంప్యూటర్ ఆపరేటర్ స్టీవెన్ ,గ్రామ కార్యదర్శులు ఆరీఫ్ హుస్సేన్, యాదవ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పాపన్నపేట

క్రీడలు దేహ దారుడ్యానికే కాకుండా మానసిక ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని మండల ప్రత్యేక అధికారి సురేష్ బాబు వెల్లడించారు. మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో సీఎం కప్ పోటీలను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. మూడు రోజులు జరగనున్న ఈ పోటీలలో మొదటి రోజు వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి, ఎస్సై శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో విష్ణువర్ధన్, తహశీల్దార్ సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, పీడీలు రమేష్, నరేష్, మహిపాల్, రాజేందర్, ప్రభాకర్ రూపేందర్, భట్టు రేణుక తదితరులు పాల్గొనగా, మొదటి రోజు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి 15 జట్లు పాల్గొన్నాయి.

నవతెలంగాణ-చిన్న శంకరంపేట.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మంగళవారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో సిఎం కప్ ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఆటలతో పాటు చదువులో కూడా రాణించాలని తెలియజేశారు. క్రీడా పోటీలలో చురుకుగా పాల్గొని క్రీడల కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశాలు ఉన్నాయని సూచించారు..ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

పల్లెల నుంచి ప్రపంచ స్థాయి వరకు ఆటల్లో ఎదిగి మన దేశాన్ని ఉన్నత శిఖరానికి తీసుకెళ్లాలని పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో సీఎం కప్పు క్రీడలకు ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థిని విద్యార్థులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అక్కడే ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి సంకల్పంతో గ్రామీణ ప్రాంతాల నుండి ఉన్నత స్థాయి వరకు క్రీడల్లో ఎదగాలని చీఫ్ మినిస్టర్ కప్పును ప్రవేశపెట్టారన్నారు. విద్యార్థిని విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలు నలుమూల నుంచి వచ్చిన విద్యార్థులు ఆటల్లో పాల్గొని మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి కప్పును కైవసం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థి విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి సీఎం కప్పు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. చదువుతోపాటు ఆటల్లో నైపుణ్యం సాధించి మంచి ఉద్యోగాన్ని పొందవచ్చున్నారు. అనంతరం వాలీబాల్ సర్వీస్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, సిద్ధిరాములు గౌడ్ ఎంఈఓ యాదగిరి ఎంపీడీవో ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఆయా పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్స్ జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగులను ప్రేమతో ఆదరించాలి

- దివ్యాంగులు అధైర్య పడవద్దు
- జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

నవతెలంగాణ-మెదక్

దివ్యాంగుల పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. దివ్యాంగుల ఆరోగ్య పరిస్థితిపై స్పందించి దానికి అనుగుణంగా ప్రత్యేకమైన వైద్య నిపుణులతో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి నెల రెండవ మంగళవారం ప్రజావాణి కార్యక్రమం దివ్యాంగుల కోసం నిర్వహిస్తామని తెలిపారు. దివ్యాంగులు ఎవరు కార్యాలయాల చుట్టూ తిరగ వద్దన్నారు. వారి సమస్యలను పరిష్కరించి ఫోన్ ద్వారా సమాచారం చేరవేయడం జరుగుతుందన్నారు. సదరం సర్టిఫికెట్ కావాలని కొందరు, డబల్ బెడ్ రూమ్ కోసం ఉపాధి కోసం దళిత తదితర సమస్యల కోసం దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. ప్రజావాణికి విశేష స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, మెప్మా పిడి ఇంద్ర ఆర్టీసీ డిఎం సురేఖ ఎల్ డి ఎం నరసింహమూర్తి కలెక్టర్ కార్యాలయం ఏవో యునెస్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి డి డబ్ల్యు స్వరూప డిఎంహెచ్ఓ కార్యాలయ అధికారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో ఆశ వర్కర్ల నిరసన





నవతెలంగాణ-వెల్దుర్తి

హైదరాబాద్‌కు తరలి వెళ్తున్న ఆశ వర్కర్లను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మండలంలోని ఆశ వర్కర్లు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చాలీ చాలని వేతనంతో నిధులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ.18 వేల వేతనం అమలు చేసి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. నిజామాబాద్ నిర్మల్ కు చెందిన ఆశ వర్కర్లను తూప్రాన్ మండలం పరిధిలో ఉన్న టోల్గేట్ వద్ద అదుపులోనికి తీసుకొని వెల్దుర్తి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఆశ వర్కర్‌లు తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం తరలి వెళుతున్న మమ్ములను అకారణంగా పోలీసులతో దాడి చేయించి అరెస్ట్ చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

కరోన సమయంలో కరోనా పేషెంట్‌లకు ఎన్నో సేవలు అందించిన తమకు గవర్నమెంట్ కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ తరలిన ఆశా కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్‌లు మాట్లాడుతూ.గత 20 ఏళ్లుగా గ్రామాలలో ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. గ్రామంలో ఆశా కార్యకర్తలు ఎన్నో రకాల సేవలు అందిస్తున్నామన్నారు. ఎన్నో సర్వేలు చేస్తున్నామన్నారు. కరోనా వచ్చిన సమయంలో కరోనా సోకిన వ్యక్తిని వారి కుటుంబ సభ్యులు కూడా ముట్టుకోలేదని అటువంటి సమయంలో వారందరికీ ముట్టుకొని సేవలందించడం జరిగిందన్నారు. ప్రమాదాలు జరిగి ఆశా వర్కర్లు చనిపోయినట్లయితే కుటుంబాలు రోడ్డుపాలవుతున్నాయని ఇన్సూరెన్స్ కూడా కల్పించాలన్నారు .ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల మండల ప్రెసిడెంట్ పుష్పలత,లక్ష్మి, పవని, పద్మగౌరి,రేఖ తదితరులు ఉన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-మెదక్ టౌన్



అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని కళాశాలలోని రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే హుస్సేన్ అధ్యక్షత వహించగా రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కే రాజా గౌడ్ కన్వీనర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మానవ హక్కులపై సర్టిఫికెట్ కోర్సును డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ జస్టిస్ సిహెచ్ జితేందర్, అడిషనల్ ఎస్పీ మహేందర్, ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి రాహుల్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్రబోస్ గౌడ్, గణపతి, వెంకటేశ్వర, దేవదాస్, డిఎస్పి ప్రసన్నకుమార్, సుజాత రాజు సర్టిఫికెట్ కోర్సు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జస్టిస్ జితేందర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటన ఐక్యరాజ్యసమితి 1948 డిసెంబర్ 10న ఆవిష్కరించిందని, కానీ సనాతనమైన భారతీయ ధర్మంలో వేదాలలోని రుగ్వేదంలోని పదవ మండలంలోని మానవ హక్కుల ప్రస్తావన ఉన్నదని, అంతటి గొప్ప చరిత్రకు వారసులమైనందుకు మనందరం గర్వపడాలన్నారు. మానవ హక్కులపై మార్గదర్శనం చేసిన గొప్ప దేశం భారతదేశమని అలాంటి మానవ హక్కుల ఉల్లంఘన ఎక్కడ జరిగిన పోలీసు, న్యాయ వ్యవస్థల దృష్టికి తీసుకురావడంలో ప్రజలను చైతన్యవంతులు చేయడంలో యువత ముఖ్యంగా విద్యార్థులు స్ఫూర్తి ప్రదాతలుగా ఉండాలని ఉద్బోధించారు. అడిషనల్ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ మహేందర్ మాట్లాడుతూ హక్కులనేవి కులము, మతము, స్త్రీ, పురుష, ప్రాంత వివక్ష లేకుండా మానవులందరికీ సమానంగా ఉంటాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే హుస్సేన్, రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ కే రాజా గౌడ్ ను అభినందిస్తున్నానని చెప్పారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్రబోస్ గౌడ్, తాను ఈ కళాశాల పూర్వ విద్యార్థిగా చదువుకొని ఈ స్థాయిలో ఉన్నందుకు తనకు చాలా గర్వంగా సంతోషంగా ఉందన్నారు. హక్కుల పరిరక్షణలో విద్యార్థులకై ఎలాంటి సహాయం చేయడానికి అయినా తాను ముందుంటానని తెలిపారు.

కార్మికుల సమస్యలు ప్రభుత్వానికి పట్టదా?

- నిర్బంధాలతో కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరు
- అక్రమ అరెస్టుల పట్ల సీఐటీయూ ఖండన



నవతెలంగాణ-మనోహరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆశ వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని శాంతియుతంగా ధర్నాకు వెళ్తున్న ఆశ వర్కర్లను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషనులకు తీసుకుపోవడం చాలా దారుణమని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి అన్నారు. అర్ధరాత్రి ఇండ్ల దగ్గరకు వచ్చి డోర్స్ కొట్టి నాయకులను అక్రమంగా అరెస్టు పోలీస్ స్టేషన్లో పెట్టడమేంటని కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు అంటే ఇదేనేమోనన్నారు. మెదక్ జిల్లాలో ఆశ, వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని కోరితే రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత అర్ధరాత్రి కార్మికుల ఇళ్లల్లో వెళ్లి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం చాలా దారుణమన్నారు ఇలాంటి అరెస్టులతో భయపడే ప్రసక్తి లేదన్నారు ఆశ వర్కర్లు పారితోషికం వద్దు పిక్స్ వేతనం రూ.18 వేలు అమలు చేయాలని 15 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అరెస్టులతో నిర్బంధ లతో ఉద్యోగ కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరని ప్రభుత్వం తెలుసుకోవాలని హితవు పలికారు. అరెస్టు అయిన కార్మికులను భేషరతుగా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు

సమ్మె బాట పట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

- బిఆర్ఎస్ సంఘీభావం

నవతెలంగాణ-మెదక్ టౌన్

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని హన్మకొండలో దీక్ష చేస్తున్న ఉద్యోగస్తుల వద్దకు పిసిసి హోదాలో వెళ్లి మాటిచ్చి ముఖ్యమంత్రి అయ్యాక రేవంత్ రెడ్డి వారిని రోడ్డు ఎక్కించారని మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆరోపించారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల ముఖ్య నేతలను ముఖ్యమంత్రి పిలిపించుకొని మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శాసనసభ సమావేశాలలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే విధంగా కేటీఆర్, హరీష్ రావు దిష్టికి తీసుకెళ్తానని అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే విధంగా ప్రయత్నం చేస్తానని పద్మ దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. శాసనమండలిలో కూడా ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి వీరి సమస్యలపై గళం ఎత్తాలన్నారు. ప్రజల కళ్లల్లో సంతోషం చూడాలంటే చిన్నపాటి ఉద్యోగస్తులను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్ కృష్ణ రెడ్డి, ఆర్కే శ్రీనివాస్, భీమరి కిషోర్ కుమార్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, పట్టణ పార్టీ కో-కన్వీనర్లు లింగ రెడ్డి, కృష్ణ గౌడ్, జుబెర్ అహ్మద్, నాయకులు ప్రభు రెడ్డి, కిష్టయ్య, ఎలక్షన్ రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, గౌస్ గట్టేష్, రుక్మాచారి, దశరథం, కిరణ్, రంజిత్, చందు పాషా తదితరులు పాల్గొన్నారు.



ఆశ కార్యకర్తల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం



- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి

నవతెలంగాణ-మద్దూరు

ఆశా కార్యకర్తల అరెస్టులు అప్రజాస్వామికమని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి అన్నారు. మంగళవారం మద్దూరు, దూల్మిట్ట మండలాల ఆశ కార్యకర్తలు చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళుతున్నారని పోలీసులు మండలంలోని పలు గ్రామాల ఆశ కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా వారికి ఆయన సంఘీభావం తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ఇవ్వాలని, ఎన్నో ఏళ్లుగా వారి సమస్యలు ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఆశా కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సామరస్యంగా శాంతియుతంగా నిర్వహించబోయే కార్యక్రమానికి వెళుతున్న ఆశా కార్యకర్తల అరెస్టు చేసి నిర్బంధించడం దురదృష్టకరమని అన్నారు. వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమాలను అనిచివేసిన ఏ ప్రభుత్వమైనా ప్రజా తిరుగుబాటు చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. అరెస్టైన ఆశా కార్యకర్తలు పాకాల జయ, మనెమ్మ, మంజుల, బాబాయ్, ప్రవలిక, కమలమ్మ, రజిత ఉన్నారు. వీరికి సంఘీభావంగా సీపీఐ(ఎం) నాయకులు పిట్టల నరేష్, రాగుల రవి, చందు, సురేష్, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
బుధవారం | 11 డిసెంబర్ 2024 | www.navatelangana.com

సమన్వయంతో సీఎం కప్ క్రీడలను నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ఎం .మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్: సమన్వయంతో సీఎం కప్ క్రీడలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం .మను చౌదరి అన్నారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో క్రీడాశాఖ, జిల్లా అధికారులతో సీఎం కప్ క్రీడల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి ఈ నెల 7, 8 తేదీల్లో గ్రామపంచాయతీ స్థాయిలో, 10 నుంచి 12వ తేది వరకు మండల స్థాయిలో, 17, 18, 19 తేదీల్లో జిల్లా స్థాయిలో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, ఫుట్ బాల్, హ్యాండ్ బాల్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, స్విమ్మింగ్, యోగ, భాక్సింగ్, సైక్లింగ్, జూడో, చెస్,క్రీడా పోటీలను నిర్వహిస్తారని తెలిపారు. జిల్లా స్థాయి క్రీడాల్లో ఎంపికైన క్రీడాకారులను రాష్ట్ర స్తాయి క్రీడా పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖలకు నిర్దేశించిన విధులను సమన్వయంతో నిర్వహించి, క్రిడాకారులకు పలు రకాల ఏర్పాట్లను ఎలాంటి లోటు లేకుండా చేయాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, వివిధ శాఖల అధికారలు, పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలుంటే తెలపాలి

- జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రా లపై అభ్యంతరాల కోసం మంగళ వారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయిలోని రాజకీయ పార్టీలతో జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో జిల్లాలోని 491 గ్రామ పంచాయతీలలోని వార్డుల్లో 4350 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తూ కేంద్రాల జాబితాను గ్రామ పంచాయతీల్లో ప్రచురించారన్నారు. ఈ నెల 12న మండల కేంద్రాలో ఎంపీడీఓలు మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశం ఉంటుందని, కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలుంటే తెలియజేస్తే మార్పులు, చేర్పులు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంబంధిత అధికారులు, జిల్లా ప్రజప్రతినిధులు పాల్గొన్నారు.

జేపీ తండా గ్రామంలో రేషన్ షాపు ప్రారంభం

నవతెలంగాణ-నంగునూరు : మండలంలోని జేపీ తండా గ్రామంలో చౌక ధరల దుకాణం (రేషన్ షాపు) షాప్ నం. 3820032 ను మంగళవారం గ్రామ ప్రత్యేక అధికారి, మండల విద్యాశాఖాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి ప్రారంభించారు. రేషన్ షాప్ మంజూరు పట్ల గ్రామస్తులు ఎన్నో రోజుల కల నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు. గ్రామస్తులు రేషన్ షాపు మంజూరు చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ జయసూర్య, పంచాయతీ కార్యదర్శి అమర్, తాజ మాజీ సర్పంచ్ భూక్యా బిక్షపతి నాయక్, ప్రధానోపాధ్యాయులు చంద్రం, లక్ష్మణ్ నాయక్, మాజీ వార్డు సభ్యులు,సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

అనాధలకు అమ్మానాన్నగా రోస్

నవతెలంగాణ-గజ్వేల్ : అనాధలకు అమ్మానాన్నగా ఎస్‌వీ రోస్ సంస్థ అండగా ఉంటుందని ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, ఫాదర్ అనిల్ రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ టీవైఆర్ గార్డెన్లో అనాధలకు పిల్లలకు జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. వారు పాల్గొని మాట్లాడుతూ 2001 నుంచి ఇప్పటివరకు అనేక సేవా కార్యక్రమాలను ఎస్వీ రోస్ సంస్థ నిర్వహిస్తుందని తెలిపారు. పిల్లలే కాకుండా అనాధ అయిన పెద్దలకూడా చేరా తీసి వారిని ఆదుకుంటున్నారన్నారు. ఎస్‌వీ రోస్ డైరెక్టర్ ప్లాహీ మాట్లాడుతూ జగదేపూర్, గజ్వేల్ మండలాల్లో 60 గ్రూపులను ఏర్పాటు చేసి 600 మంది వివిధ రకాల చేతి వృత్తులను నేర్పిస్తూ స్వయం ఉపాధిని పొందేలా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ సివిల్ జడ్జి ప్రియాంక, ట్రాఫిక్ సీఐ మురళి, నాయకులు దయాకర్ రెడ్డి, సర్పంచి లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ చేత ఉత్తమ అధికారిగా అవార్డు

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని రేబర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవ్ యాదవ్, ఉత్తమ సేవలు అందించినందుకు గాను జిల్లా కలెక్టర్ మను చౌదరి, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మాధవ్ జాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి ప్రోగ్రామ్‌ల్లో చురుకుగా పాల్గొని ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో, తడి చెత్త పొడిచెత్త వేరు వేరు చెషి వర్మీ కంపోస్ట్ తయారు చెయ్యడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఉత్తమ అవార్డు ఇచ్చినట్లు తెలిపారు. ఉత్తమ అవార్డు రావడానికి సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇందిరమ్మ కమిటీలో మాదిగలకు మొండిచేయ్యి

నవతెలంగాణ-సిద్దిపేట : ఒక కమిటీ వేసేముందు అక్కడి సామాజిక సమీకరణాలు చూసుకొని కమిటీ వేయాలని, 37వ వార్డులో ఇంద్రమ్మ కమిటీలో మాదిగలకు స్థానం కల్పించలేదని వార్డు నాయకులు జువ్వన్న ప్రసాద్, బయ్యారం యాదగిరిలు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలో ఎవరికి నచ్చిన పేర్లు వారు రాసుకోవచ్చా, అలాగైతే ప్రభుత్వం నిబంధనలు ఎందుకని అని ప్రశ్నించారు. దీనిపై స్థానిక నాయకులు ఆలోచన చేసి, తక్షణమే మాదిగ సామజిక వర్గానికి చోటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందాల దాసు, పెర్క యాదగిరి, పెర్క సాయి తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్ : హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామానికి చెందిన బండి శ్రీధర్ (28) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు గ్రామానికి చెందిన శ్రీధర్ టాటా ఏసీ ట్రాలీ ఆటో నడుపుతూ కుటుంబం పోషించేవాడు. శ్రీధర్ ఇటీవల ఆన్లైన్ గేమ్‌తో నష్టపోయి ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. దీంతో ఇంట్లో కుటుంబ సభ్యులు ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుని భార్య సౌమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం తరలించారు. శ్రీధర్ మృతి పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతునికి భార్య కుమారుడు ఉన్నారు.

చదువు ద్వారనే సమాజంలో గుర్తింపు

- ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్

నవతెలంగాణ-దౌల్తాబాద్

చదువు ద్వారానే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతామని ఉన్నత చదువులు చదువుకుంటే సమాజంలో గుర్తింపు విలువ లభిస్తాయని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. మంగళవారం మండలంలోని ఇందుప్రియాల్ గ్రామంలో ఆమె కుమారుడు ఇమ్రాన్ జన్మదినం సందర్భంగా మూడు అంగన్వాడీ కేంద్రాల చిన్నారులకు పలకలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ఇమ్రాన్ పుట్టినరోజు సందర్భంగా ఎదైన సేవ కార్యక్రమం చేయాలనే ఆలోచనతో వాటిని పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ చదువుకోవాలి

నవతెలంగాణ-గజ్వేల్

ప్రతి ఒక్కరూ చదువుకోవాలి, 18 ఏండ్లలోపు పిల్లలు పాఠశాలలో ఉండాలని గజ్వేల్ సివిల్ జడ్జి ప్రియాంక అన్నారు. మంగళవారం ఎస్‌వీ రోస్ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ప్రత్యేకంగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు తమ పిల్లలను విద్యావంతులను చేయడంలో కీలకపాత్ర పోషించాలని సూచించారు. చిన్నపిల్లలు కూలీలకు వెళ్తే తమకు సమాచారం ఇవ్వాలని తమ చట్టం ప్రకారం తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇండ్లలో పనిచేస్తున్న మహిళలను, పిల్లలను వేధిస్తే సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు. చిన్న చిన్న గొడవలకు కోర్టులకు రావద్దని రాజీ చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీ రోస్ డైరెక్టర్ ప్లాహీ, సర్పంచ్ లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు ప్రతాపరెడ్డి, గాడి పల్లి భాస్కర్, ఫాదర్ అనిల్ రెడ్డి, దయానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి క్లైం అందజేత

నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని నర్మెట పురుషుల పొదుపు సంఘ సభ్యుడైన వడ్లకొండ రాజు ఇటివలే మరణించాడు. అతనికి చెల్లించాల్సిన అభయనిధి విపత్సహాయం రూ.10వేలు, సామూహిక నిధి క్లైం రూ. 30వేలు పొదుపులు, బోనస్‌లు మొత్తం కలిపి రూ.49,830లు నామినికి చెల్లించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు కడారి తిరుపతి రెడ్డి, సీడీఎఫ్ అధికారి జి. రేణుక, సంఘం అధ్యక్షులు బాలయ్య, ఉపా ధ్యక్షులు పర్షరాములు, పాలకవర్గం కనకయ్య, పాల్గొన్నారు.

సమీకృత భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి

- నిర్మాణం పూర్తి కాకముందే గోడలు బీటలు వారుతున్న భవనం
- సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో
- సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో భవనం ఎదుట నిరసన



నవతెలంగాణ-చేర్యాల

ప్రభుత్వ కార్యాలయాలన్ని ఒకే చోట ప్రజలకు అందుబాటులో ఉండాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం హయాంలో మంజూరు చేసి పనులను చేపట్టినప్పటికీ గత ఆరు నెలల నుంచి పూర్తిగా భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయని, వెంటనే పనులను ప్రారంభించి పూర్తి చేయాలని సీపీఐ(ఎం)సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిలిచిపోయిన సమీకృత భవన నిర్మాణ పనులను సీపీఐ(ఎం) చేర్యాల పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం పరిశీలించి, భవనం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 ఫిబ్రవరి 12న రూ. 17 కోట్ల వ్యయంతో భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారని, నేటికీ ఆరేండ్లు గడుస్తున్నా ఈ పనులు పూర్తి కాకుండా అసంపూర్తిగా నిలిచిపోయాయని విమర్శించారు. అన్ని విధాల అభివృద్ధిలో వెనుకబడిన చేర్యాల ప్రాంతాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్నప్పటికీ గత ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుగానే ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని నిలిచిపోయిన సమీకృత భవనాల నిర్మాణ పనులే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రభుత్వాల అశ్రద్ధ వల్ల పనులలో ఏమాత్రం నాణ్యత ప్రమాణాలు పాటించలేదన్నారు. పనులు పూర్తికాకముందే ఎక్కడికక్కడ భవనం గోడలు బీటలు వారయని, ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజల పైన ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి వెంటనే చర్యలు నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేయించి ప్రభుత్వ కార్యాలయాలు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటాన్ని ఉధృతం చేసి సాధించుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, పార్టీ కార్యకర్తలు ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, ఇప్పకాయల శోభ, తొడంగల రామచంద్రం, రాళ్ల బండి చందు, గుండ్ర రవీందర్, దండెబో యిన భాస్కర్, చింతకింది డానియల్, బియ్య సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను పరిశుభ్రంగా వాడుకున్న వారికి సన్మానం

- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాలనుసారం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ద్వార నవంబర్ 19 నుంచి డిసెంబర్ 10 ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో మండల అధికారుల ద్వారా ప్రజల్లో పారిశుధ్యంపైన అవగాహన కల్పించడం, వ్యక్తిగత మరుగుదొడ్లను అలంకరించుకున్న వారిని గ్రామ, మండల స్థాయిలో గుర్తించి వారికి సన్మానించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు, వ్యక్తిగత మరుగుదొడ్డి అలంకరించుకున్న వారికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు, త్రాగునీరు, పారిశుధ్యం మానవ హక్కులగా గుర్తించడం జరిగిందన్నారు. ఇందుకుగాను ప్రభుత్వాలు, ప్రజలందరికీ సౌకర్యంగా ఉండేలా పారిశుధ్య ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల వారోత్సవాలను క్షేత్రస్థాయిలో నిర్వహించిన అధికారులను ఇందుకు సహకరించిన ప్రజలను అభినందించినారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కాండం తొలుచు పురుగు ప్రారంభంలోనే కట్టడి చేయాలి

- వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున

నవతెలంగాణ-తొగుట

కాండం తొలుచు పురుగు ప్రారంభ దశలోనే క్రిమి సంహారక మందుల చల్లి నష్టాన్ని తగ్గించవచ్చుని వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున తెలి పారు. బండారుపల్లి గ్రామానికి చెందిన కోక సుధాకర్ రెడ్డి అనే రైతు వరినాటు వేశాడు. పొలం చుట్టుపక్కల వరి పొలాలు లేకపోవడం వలన కాండం తోలుచు, తల్లి రెక్కల పురుగు ఉధృతి అధికంగా ఉందని మంగళవారం రైతుకు సూచన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాండం తోలుచు పురుగు పిలక దశ కంటే కంకి దశలో ఈ పురుగు నష్టం అధికంగా చెప్పారు. ఈ పురుగు పంట యొక్క ప్రారంభ దశలో కనిపిస్తుందని అన్నారు. దీపపు ఎరా (సోలార్ లైట్ ట్రాప్) ద్వారా వరి పొలాల్లో పెట్టుకోంటే తల్లి రెక్కల పురుగును కట్టడి అవుతుంది. దీంతో గుడ్ల ఉత్పత్తిని ఆపవచ్చువివరించారు. ఉధృతిని బట్టి పురుగుల మందు పిచికారి చేయాలి. ఈ కార్యక్రమంలో రైతులు నర్సింలు, మల్లయ్య, సత్య లింగం, పండరి పాల్గొన్నారు

ఆశ వర్కర్లను అరెస్టు చేయడం సరికాదు

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తునికి మహేష్

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



నారాయణరావుపేట మండల కేంద్రంలో ఆశ, వర్కర్లకు కనీస వేతన అమలు చేయాలని సమ్మెకు హైదరాబాద్‌కు బయలుదేరుతుంటే పోలీసులు కార్మికుల ఇళ్లల్లో వెళ్లి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం చాలా దారుణమని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తునికి మహేష్ అన్నారు. ఇలాంటి అరెస్టులతో భయపడే ప్రసక్తి లేదన్నారు. ఆశ వర్కర్లకు పారితోషికం వద్దు ఫిక్స్ వేతనం రూ.18 వేల అమలు చేయాలని 15 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను కాంగ్రెస్ మేనిఫెస్టో పెట్టింది. ఆరోగ్య కమీషనర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ హైదరాబాద్ బయలు దేరుతున్న ఆశ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లు నిర్బంధించడం అన్యాయ మని అసహనం వ్యక్తం చేశారు. అరెస్టులతో నిర్బంధలతో ఉద్యోగ కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరన్నారు. వారి శ్రమకు తగిన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన కార్మికులను భేషరతుగా తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అసంఘటితరంగా కార్మికులకు వెల్ఫేర్ బోర్డు అమలు చేయాలి

నవతెలంగాణ-కొండపాక



కార్మికులందరికీ కనీస వేతనాల జీవోను వెంటనే విడుదల చేసి అమలు పరచాలని, అసంఘటితరంగా కార్మికులకు వెల్ఫేర్ బోర్డు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నర్సయ్య డిమాండ్ చేశారు. మంగళవారం వెలికట్ట ఎక్స్ రోడ్ వద్ద మండల కమిటీ సమావేశం జాలిగామ ప్రభాకర్ అధ్యక్షతనలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో అసంఘటితరంగా కార్మికులకు స్కీం వర్కర్లకు సమగ్ర చట్టం చేసి కనీస వేతనాలు రూ.26వేలు అమలు చేసి జీవో గజిట్ చేసి అమలు పరచాలని కోరారు. రాష్ట్రంలో కార్మికుల ప్రయోజనాల కాపాడతామని ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పి అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. ఏడాది పూర్తి చేసుకున్న ఇప్పటికీ అమలు కాలేదని అమలు పరచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అసంఘటితరంగా కార్మికులైన హమాలీ, రోడ్డు ట్రాన్స్పోర్ట్, ఇతర కార్మికులకు వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల జిల్లా నాయకుడు బర్మా కొమురయ్య, కనకయ్య గొడుగు నారాయణ, ఆరుట్ల నర్సింలు రాగుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

వరికొయ్యలను సేంద్రియ ఎరువుగా మార్చుకోవాలి

- మండల వ్యవసాయ అధికారిణి శేషశయన

నవతెలంగాణ-వర్గల్

వరికొయ్యలు కాల్చడం వలన జరిగే నష్టాలను గురించి మండలంలోని తునికిఖల్సా గ్రామంలో రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో మండల వ్యవసాయ అధికారిణి శేషశయన మాట్లాడుతూ.. రైతులు తమ వరి కొయ్యలు కాల్చడం వలన పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని, భూమిలో ఉన్నటువంటి సూక్ష్మ ఖనిజాలు దెబ్బతింటాయన్నారు. వరికొయ్యలను కాల్చకుండా దుక్కిలోనే కలియదున్ని ఎస్-ఎస్‌పీ (సింగిల్ సూపర్ పాస్పేట్)ని చల్లడం వలన వరికొయ్యల పొలంలోనే కుళ్లిపోయి సేంద్రియ ఎరువుగా మారుతుంది అన్నారు. కలియదున్నడం వలన నత్రజని, పాస్పరస్ శాతం భూమిలో పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ధర్మేందర్, సంతోష్, భారతి, సునీత, సుప్రజ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు కనీస వేతనంగా రూ.18 వేలు చెల్లించాలి



నవతెలంగాణ -దుబ్బాక

ఆశా కార్యకర్తలకు కనీస వేతనంగా రూ.18 వేలు చెల్లించాలని, సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన కమిషనరేట్ ముట్టడిలో భాగంగా చలో హైదరాబాద్‌కు తరలివెళ్తున్న పలువురు ఆశా కార్యకర్తలను మంగళవారం దుబ్బాక పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు విజయలక్ష్మి, రేణుక మాట్లా డుతూ ఏళ్ల తరబడి తమతో సేవలు చేయించుకుంటున్నప్పటికీ తమకు కనీస వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ఆశాలకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఆశా కార్యకర్తలు శ్యామల, వసంత, దేవలక్ష్మి, రమ్య, భారతమ్మ, కే.మంజుల, ఎం.మంజుల, సుమలత ఉన్నారు.

మిరుదొడ్డి : తమ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ధర్నాలో పాల్గొనేందుకు వెళుంటే ఆశ వర్కర్లను పోలీసులు అక్రమంగా అరెస్టులు సరైంది కాదని ఆశ వర్కర్ల మండల అధ్యక్షురాలు బాలమణి అన్నారు. మండలానికి చెందిన ఆశా వర్కర్లు మంగళవారం ధర్నాకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకోని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం ధర్నాకు వెళుతుంటే పోలీసులచే ప్రభుత్వం అక్రమంగా అరెస్టులు చేయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలి చాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, అక్రమ అరెస్టులతో ప్రభుత్వం భయపెట్టాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ఆశ వర్కర్లు కవిత, జ్యోతి పలువురు పాల్గొన్నారు.

రాయపోల్ : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని గత కొన్ని రోజులుగా ప్రభుత్వాన్ని కోరుతుంటే పరిష్కరించకపోగా నిరసన వ్యక్తం చేసినందుకు మహిళలను చూడకుండా దాడి చేయడం దారుణమన్నారు. మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునివ్వడంతో ముందస్తు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాయపోల్, దౌల్తాబాద్ మండలాల ఆశా వర్కర్లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 ఏండ్ల నుంచి ఆశా వర్కర్లుగా పని చేస్తున్న కనీస వేతనం లేదన్నారు. ఆశ వర్కర్లకు ఫిక్స్ డ్ వేతనం 18 వేలు ఇవ్వాలని, ఉద్యోగాలు క్రమబద్దీకరించాలని,ఈఎస్ఐ, పిఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పోరాటం ఉధృతం చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు యాదమ్మ, రజిత, భాగ్యలక్ష్మి, కవిత, జ్యోతి, బాలమణి, కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

కోహెడ: ఆశా కార్యకర్తలకు రూ.18 వేల వేతనాన్ని పెంచాలని, పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ ఛలో హైద్రాబాద్‌కు ఇచ్చిన పిలుపు మేరకు వెళ్ళకుండా పోలీసులు ఆశా కార్యకర్తలను మంగళవారం ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు దబ్బెడ రజిత విలేకరులతో మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చెసేందుకు వెళ్ళకుండా అక్రమంగా అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. పనికి తగిన వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం అలసత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి తమకు నెలకు రూ.18 వేల వేతనాన్ని ఇవ్వాలని కోరారు. అరెస్ట్ కాబడిన వారిలో కొంకటి అశ్విని, వెల్దండి కవిత, మొగురం పద్మ పుష్ప, వసంత, జ్యోతి, లావణ్య ఉన్నారు.

ఎయిర్ బస్ డ్రైవర్‌ల సమస్యల పరిష్కరించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

ఎయిర్ బస్ డ్రైవర్‌ల సమస్యల పరిష్కరించాలని, తమ యజమాన్యం తమకు భద్రతను కల్పించాలని, జీరో టికెట్ మూలంగా బస్సుల్లో ప్రయాణికులు అధికంగా ప్రయాణి స్తున్నారని, దాంతో ఇబ్బందులు తప్పడం లేదని ఎయిర్ బస్ డ్రైవర్స్ యూనియన్ సిద్దిపేట డిపో అధ్యక్షుడు రవి అన్నారు. బస్సు డిపో వద్ద మంగళవారం ఎయిర్ బస్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ఎక్కువ సంఖ్యలో ప్రయాణి కులను ఎక్కించుకోవాలని ఒత్తిడి తెస్తున్నారని, యాజమాన్యం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు లింగం, ఖలీల్, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, చందు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల పట్ల మొండివైఖరి వీడాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

సమగ్ర శిక్ష ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరిని వీడాలని ఎస్ఎస్‌ఏ మండల అధ్యక్షులు మహేష్ అన్నారు. మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు పూర్తిస్థాయి సమ్మెకు దిగుతూ నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం నుంచి టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. గత నాలుగు రోజులుగా రాష్ట్ర ప్రభుత్వానికి తమ డిమాండ్ల నిరసన వ్యక్తం చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో పూర్తిస్థాయి సమ్మెకు వెళ్లడం జరిగిందని వెల్లడించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించే వరకు సమ్మె కొనసాగిస్తామని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు కిష్టయ్య, మధు, మథిన్, విష్ణు, స్వామి పలువురు పాల్గొన్నారు.

గంజాయి డ్రగ్స్ విక్రయిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-మద్దూరు

గంజాయి డ్రగ్స్ విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మద్దూరు ప్రొబేషనరీ ఎస్సై సౌజన్య హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని కిరాణా షాప్, పాన్ షాప్‌ల్లో డాగ్స్ స్కాడ్‌తో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలు కావద్దని, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని ఆమె తెలిపారు. ఆ షాప్‌ల్లో ఎక్కడ గంజాయి, డ్రగ్స్, విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మహేందర్, డాగ్స్ స్కాడ్ సిబ్బంది, ఉన్నారు.

మానసిక ఉల్లాసానికి, శరీర దృఢత్వానికి క్రీడలు దోహదం

నవతెలంగాణ-నంగునూరు

సీఎం కప్ 2024 మండల స్థాయి క్రీడలు మంగళవారం నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ప్రారంభమయ్యాయి. ఎంపీడీఓ,క్రీడల కన్వీనర్ బి.లక్ష్మప్ప, మెంబెర్స్ తహసీల్దార్ జి.సరిత, ఎంఈఓ తగిరెడ్డి దేశిరెడ్డి, రాజగోపాల్ పేట ఎస్సై ఆసీఫ్ ఆధ్వర్యంలో కబడ్డీ, ఖోఖో, వాలిబాల్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.కిషన్, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, కళాశాల సిబ్బంది, మాజీ సర్పంచ్ దేవులపల్లి యాదగిరి, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి : మానసిక ఉల్లాసానికి, శరీర దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని స్పెషల్ ఆఫీసర్ గణేష్ అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడలను అధికారులు ప్రారంభించారు. వివిధ గ్రామాలకు చెందిన కబడ్డీ, వాలీబాల్ క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ గణేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సీఎం కప్ ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని వెల్లడించారు. ప్రతి గ్రామం నుంచి క్రీడాకారులు సీఎం కప్ పోటీల్లో పాల్గొనిప్రతిభను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఎంఈఓ ప్రవీణ్ బాబు, అంజయ్య, ఎంపీఓ జహీరుద్దీన్, పంచాయతీ కార్యదర్శులు, పలువురు పాల్గొన్నారు.

అక్కన్నపేట : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీఎం కప్పు పేరుతో మండల స్థాయి క్రీడా పోటీలను మంగళవారం ఎంఈఓ రంగ, ఎంపీడీవో జయరాం నాయక్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జంగపెల్లి ఐలయ్య హాజరై మాట్లాడుతూ మెరుగైన జీవితానికి క్రీడలే దోహదపడతాయని, క్రీడలు మానసికొల్లాసాన్ని పెంపొంది స్తాయని, క్రీడలతో మనోధైర్యం పెరుగుతుం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల కోసం సీఎం కప్ పేరుతో ప్రోత్సాహం అందిస్తోందన్నారు. అనంతరం కాసేపు విద్యార్థులతో వాలీబాల్, కోకో, కబడ్డీ ఆడారు. తదానంతరం అక్కన్నపేట మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కైలు నాయక్ విద్యార్థులందరికీ అల్పాహారం, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఈటీ వెంకట నరసయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సాంబరాజు, మాజీ జడ్పీటీసీ బీల్ నాయక్, కాంగ్రెస్ నాయకులు బందారపు శ్రీనివాస్, అంతకపేట గ్రామ శాఖ అధ్యక్షులు కాశబోయిన రవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్, దాసరి కృష్ణ, తదితరులు, పాల్గొన్నారు.

కొండపాక : విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. కొండపాక వేద ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో ఉమ్మడి కొండపాక మండల సీఎం కప్పు క్రీడా పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని కబడ్డీ ఆట ఆడి ప్రోత్సాహాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నాడు. గెలుపు ఓటములు సహజమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తుందన్నారు. ప్రజాప్రతినిధులు ఒక జట్టుగా, అధికారులు ఒక జట్టుగా ఏర్పడి కబడ్డీ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఉమ్మడి కొండపాక ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్‌లు దిలీప్ నాయక్, మల్లికార్జున్ రెడ్డి, ఎంఈఓలు శ్రీనివాస్ రెడ్డి, బచ్చలి సత్తయ్యల ఆధ్వర్యంలో సీఎం కప్పు పోటీలు జరగగా ఉమ్మడి కొండపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, వాసరి లింగారావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

తొగుట: సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను తోగుట సీఐ లతీఫ్, ఎస్ఐ రవి కాంత్ రావు, మండల విద్యాధికారి నర్సయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మాన సికోల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నా రు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థులలో క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడా పోటీలు ఎంత గానో ఉపయోగపడ తాయని తెలిపారు. మండల స్థాయి క్రీడలు మూడు రోజుల పాటు కొనసాగుతాయని అన్నారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జట్టును జిల్లా స్థాయికి క్రీడల పోటీలకు ఎంపిక చేస్తామని చెప్పారు. పోటీలలో గెలుపొంది మండలాని అవార్డులు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ, వ్యాయమ ఉపా ధ్యాయులు మురళీధర్, భాస్కర్, కనకయ్య పాల్గొన్నారు.

మద్దూరు: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడలను మండల అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించి మద్దూరు, దూల్మిట, మండలాల పేర్లను రాష్ట్రస్థాయిలో నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రహీం, ఎంపీడీవో రామ్మోహన్, ఎంఈఓలు వరదరాజు, మీనాంజనేయులు, ప్రొబేషనరీ ఎస్సై పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, హ్యాండ్ బాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర మల్లేశం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మేక మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు ఎఫ్ఎం షౌకత్ అలీ, పితఉటి ఇంతియాజ్, పిడి ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షకు పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలి

• జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్: గ్రూప్-2 పరీక్ష అభ్యర్థులు ప్రశాంతమైన వాతావరణంలో రాసేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చెయ్యాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో గ్రూప్-2 పరీక్ష నిర్వహణ సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ పి.రాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గ్రూప్-2 పరీక్ష నిర్వహణ గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 37 సెంటర్లలో 13,714 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్ష రాయనున్నారని, జిల్లా కేంద్రంలో 4 రూట్లలో రూట్ అధికారులు పరీక్ష కేంద్రాలను ఒక రోజు ముందే చూసుకొని పరీక్ష రోజు స్ట్రాంగ్ రూం నుంచి పరీక్ష పత్రాలను సెంటర్లకు చేర్చడం, తిరుగు పరీక్ష పత్రాలు సేఫ్టీ సెక్యూరిటీతో పూర్తి బాధ్యత అన్నారు. పరీక్ష సమయానికి అరగంట ముందే గేటు మూసివేస్తారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చుతూ ఏర్పాట్లు చేయాలన్నారు. నిబంధనల విషయంలో అభ్యర్థులు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ అధికారులు పరీక్ష కేంద్రం చుట్టూ 144 సెక్షన్ అమలు చేసే పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అందరు అధికారులు సమన్వయంతో గ్రూప్-2 పరీక్ష నిర్వహణను విజయవంతం చేసేలా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

నవతెలంగాణ
9
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం | 11 డిసెంబర్ 2024 | www.navatelangana.com

ప్రజావాణి దరఖాస్తుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



జిల్లా కలెక్టరేట్లో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్తో కలిసి ప్రజావాణి అర్జీదారుల నుంచి జిల్లా కలెక్టర్ దరఖాస్తులు మంగళవారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ఫిర్యాదులు తీసుకోవడమే కాకుండా సత్వరమే పరిష్కరించి అర్జీదారుడికి న్యాయం చేయాలని సూచించారు. అధికారులు వారంలోపు పరిష్కరించిన అర్జీలకు నివేదిక అందజేయాలన్నారు. ప్రజావాణిలో భూ సంబంధిత, ఆసరా పింఛన్లు, ఇతరత్రా మొత్తం కలిపి 36 ఫిర్యాదులు వచ్చాయన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్లో ఒకరికి జైలు శిక్ష

నవతెలంగాణ-మద్దూరు

డ్రంక్ అండ్ డ్రైవ్లో హుస్నాబాద్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఒకరికి ఏడు రోజుల జైలు శిక్ష విధించినట్టు మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్, మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగాం జిల్లా రఘునాథపల్లి మండలం మేకల గట్టు గ్రామానికి చెందిన జక్కుల మధు, అనే వ్యక్తి గతంలో మద్యం తాగి వాహనం నడిపిన కేసులో జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలం, ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన ఉప్పరి వరుసగాములకు మంజూరైన రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మాజీ ఎంపీటీసీ యాదగిరి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్రెడ్డి తదితరులున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్తో జీవితాలను పాడుచేసుకోవద్దు

నవతెలంగాణ-కోహెడ

డ్రంక్ అండ్ డ్రైవ్తో నిండు జీవితాలను పాడుచేసుకోవద్దని ఎస్సై అభిలాష్ అన్నారు. మంగళవారం ఎస్సై విలేకరులతో మాట్లాడుతూ జలీల్ వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి 10 మంది వ్యక్తులు పట్టుబడగా కోర్టులో హాజరుపరిచినట్టు తెలిపారు. దీంతో హుస్నాబాద్ కోర్టు న్యాయమూర్తి ఓ.శ్రీవిద్య పట్టుబడిన 8 మందికి రూ.12 వేలు జరిమానా విధించిగా మద్యం సేవించిన ఇద్దరు వ్యక్తులకు ఏడు రోజుల జైలు శిక్ష విధించినట్టు తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, మైనర్లకు వాహనాలను అప్పగించినట్లయితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే 100కు సమాచారం అందించాలని సూచించారు. ఆయన వెంట కానిస్టేబుల్ సంతోష్, తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

నవతెలంగాణ-దుబ్బాక



విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని దుబ్బాక ఎమ్మార్వో ఈ.సంజీవ్ కుమార్ అన్నారు. మంగళవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూలును మున్సిపల్ కమిషనర్ కె.రమేష్ కుమార్, ఎంఈవో వేలేటి భాస్కర్ శర్మ, సీఐ పాలెపు శ్రీనివాస్తో కలిసి ఆయన సందర్శించారు. వంటగదిని, ఆహార పదార్థాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం రెండు రోజులపాటు నిర్వహించే సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. వారి వెంట మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎస్ బుచ్చిబాబు, మండల కన్వీనర్ పీడీ జ్ఞాన్, ఉపాధ్యాయులున్నారు.

డ్రగ్స్ను తరిమడానికి యువత కంకణబద్ధులై సాగాలి

-యాంటీ డ్రగ్స్ యూత్ ఫోర్స్ ఆర్గనైజర్ తోట కమలాకర్ రెడ్డి

నవతెలంగాణ-మిరుదొడ్డి

డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు యువత కంకణబద్ధులై ముందుకు సాగాలని యాంటీ డ్రగ్స్ యూత్ ఫోర్స్ ఆర్గనైజర్ తోట కమలాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని చెప్యాల గ్రామంలో సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత యువకుల స్థితం డ్రగ్స్కు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ మహమ్మారి నుంచి యువతను కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా ఈనెల 20వ తేదీన గ్రామంలో రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవి, బాలరాజు, లింగం, కుమార్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయిన ప్రజలు

నవతెలంగాణ-గజ్వేల్

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధాల హామీలను నమ్మి రాష్ట్ర ప్రజలు మోసపోయారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ బబ్బూరి రజిత గౌడ్ అన్నారు. మంగళవారం గజ్వేల్లో విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఆరు గ్యారంటీల్లో ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు కావడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారని, రాష్ట్రంలో మరో తెలంగాణ ఉద్యమం ప్రారంభం కాబోతుందని హెచ్చరించారు.

పేద యువతి పెళ్లికి ఆర్థిక తోడ్పాటు

నవతెలంగాణ-ములుగు



పేద యువతి పెళ్లికి తెలంగాణ రాష్ట్ర విగ్ ప్ టు జెడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జూబేర్ పాషా మంగళవారం చాకలి నరసవ్వ కూతురు వివాహానికి రూ.25 వేల ఆర్థిక సాయం అందజేశారు. మన గ్రామ యువతి పెళ్లికి జుబేర్ అన్న తోడ్పడటం సంతోషకరమని అశ్వద్ధామాచారి, యూసుఫ్లు అన్నారు.

బీయస్ శాస్త్రి జయంతి

నవతెలంగాణ-గజ్వేల్

బీయస్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గజ్వేల్ తెలుగు విభాగం కార్యక్రమం నిర్వహించారు. పుల్లవ్వ నల్లగొండ జిల్లాకు చెందిన బీయస్ శాస్త్రి తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన చారిత్రక ఆధారాలైన ఎన్నో శాసనాలను వెలికి తీసి పరిష్కరించారు. వారు చూపించిన పరిశోధన మార్గాన్ని నేటితరం అందిపుచ్చుకోవాలి తెలంగాణ చరిత్ర సాహిత్యాలు మరింత సుసంపన్నం చేయడానికి అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ అంజాబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు సహాయ ఆచార్యులు డాక్టర్ ఆర్ మహేందర్ రెడ్డి, ఎస్ మహేందర్, పీజీ తెలుగు విద్యార్థులు పాల్గొన్నారు.

కట్టెలతో కొట్టి గాయపరిచిన నిందితునికి జైలు శిక్ష

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

కట్టెలతో కొట్టి గాయపరిచిన కేసులో నిందితునికి 6 నెలల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.2వేల జరిమానాను కోర్టు విధించినట్లు రూరల్ సీఐ పోలీస్ టౌన్ ఎస్ఐ అసిఫ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నంగునూరు మండల కేంద్రానికి చెందిన జంగిటి నర్సింలు 2016లో తన వ్యవసాయ పొలం వద్ద జరిగిన గొడవలో పాత కక్షలు మనసులో పెట్టుకొని జంగిటి సత్తయ్య, అతని భార్యను కట్టెలతో కొట్టి గాయపరిచాడని వచ్చిన ఫిర్యాదుతో నేరస్తుని అరెస్టు చేసి, జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించినట్టు తెలిపారు. కాగా సిద్దిపేట అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పి.శరణి కేసు విచారణ జరిపి నేరస్తునిపై నేరం రుజువైనందున మంగళవారం అతనికి శిక్షను విధించినట్టు తెలిపారు.

అయ్యప్ప స్వాములకు మహా సామూహిక బిక్ష

నవతెలంగాణ-సిద్దిపేట

బీజేపీ సిద్దిపేట జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేటలోని శ్రీ కోదండ రామాలయంలో అయ్యప్ప దీక్షా స్వాములకు మహా సామూహిక బిక్ష ఏర్పాటు చేశారు. సామూహిక బిక్షకు ముందు గురు స్వామి చింతా వెంకటేశం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. పట్టణంలోనే కాకుండా వివిధ గ్రామాల నుంచి వచ్చిన సుమారు 800 మంది వరకు అయ్యప్ప దీక్షా స్వాములు బిక్షలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దూది శ్రీకాంత్ రెడ్డి స్వామిని గురు స్వాములు, స్వాములు అభినందించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చింత వెంకటేశం, ముస్తాబాద్ రాజు, తోట వెంకటేశం, సముద్రాల శ్రీను, రూప శ్రీను, కుమార్, పాల్గొన్నారు.

దుబ్బాకను రెవిన్యూ డివిజన్గా ఏర్పాటు చేయాలి

• సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలెక్టర్కు వినతి



నవతెలంగాణ - దుబ్బాక

ఎన్నో ఏండ్లుగా ప్రజల ఆకాంక్ష అయిన దుబ్బాకను రెవిన్యూ డివిజన్గా ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మను చౌదరికి సోమవారం వినతి పత్రం అందజేసినట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.భాస్కర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గతంలో దుబ్బాక నియోజకవర్గం తాలూకా కేంద్రంగా కొనసాగిందని గుర్తు చేశారు. ఈ తాలూకా మండల వ్యవస్థ ఏర్పడ్డ నుంచి దుబ్బాక ప్రాంతం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు ఎందరు మారినా వారు ఇచ్చిన హామీల్లో ఒకటైన రెవిన్యూ డివిజన్ ఏర్పాటును మాత్రం నెరవేర్చడం లేదని ఎద్దేవా చేశారు. పాలకుల నిర్లక్ష్యంతో ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదని విమర్శించారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రెవిన్యూ డివిజన్ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించాలని రాష్ట్ర ప్రభుత్వం దుబ్బాక రెవిన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ డివిజన్ సాధనకు కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అఖిలపక్ష పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ పోరాటానికి రాజకీయాలకతీతంగా నాయకులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు మద్దతు తెలిపి దుబ్బాక రెవిన్యూ డివిజన్ సాధించుకునేందుకు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యులు భాస్కర్ రమేష్, దుబ్బాక మండల కార్యదర్శి సంగిరెడ్డి నవీన్, దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్, అక్బర్ పేట భూంపల్లి మండల కార్యదర్శి సభ్యులు సాయిలు, నాయకులు ఎండీ.సాధిక్, ఎండీ.సాజిద్, ప్రశాంత్, శ్రీనివాస్, స్వామి, కోటయ్య తదితరులున్నారు.

అదనంగా డబ్బులు వసూలు చేస్తే ఊరుకోం..

• భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

• సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్



నవతెలంగాణ-మద్దూరు

పేద రైతులకు భూములు అమ్మిన భూస్వాములు రిజిస్ట్రేషన్ చేయకుండా తిరిగి అదనంగా డబ్బులు వసూలు చేస్తే ఊరుకోమని, వారి పై తగు చట్టపరమైన చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో సీపీఐ నాయకులు తహసీల్దారును కలిసి పలు రెవిన్యూ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏండ్ల క్రితం భూస్వాముల నుంచి పేద రైతులు కొనుగోలు చేసి సాదా బైనామా కాగితాలతో 80 ఏండ్ల నుంచి కబ్జాలో ఉంటూ పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఆ రైతులకు నేటికీ పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు కాకపోవడం బాధాకరమని తెలిపారు. గతంలో సాదా కాగితాలు, రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు అమాయకత్వంతో మొటేషన్ చేసుకోకపోవడం కారణంగా పేద రైతులకు కొనుగోలు చేసిన భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని భూస్వాములను సంప్రదిస్తే భూస్వాములు, వారి కుటుంబ సభ్యులు రైతులకు పట్టాలు చేయకుండా అదనంగా డబ్బులు ఆశిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పేద రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు తరి భూమయ్య, సీపీఐ మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, కామిడి సురేందర్ రెడ్డి, వంగపల్లి వెంకటయ్య, బొమ్మ రమేష్, కుమార్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

హక్కుల దన్నుతోనే ఆత్మగౌరవం

-డీబీఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం చేసుకుంటున్నామని, హక్కుల దన్నుతోనే ఆత్మగౌరవం వస్తుందని డీబీఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అన్నారు. మంగళవారం అనంతరం పురిల్లో మానవహక్కుల దళిత హక్కులు అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది "మన హక్కులు, మన భవిష్యత్తు" అనే నినాదంతో చేసుకుంటున్నామన్నారు. మనిషి మనిషిగా జీవించడానికి హక్కులు అత్యవసరం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కులాల ఖైదీలు చేతనే మరుగుదొడ్డు కడిగించడం, ట్యాంకులు శుభ్రం చేయించడం వంటి పనులు జరుగుతున్నాయి. దేశంలో కులం పేరుతో మానవ హక్కుల ఉల్లంఘనలు ఏ మేరకు జరుగుతు న్నాయో అర్థమవుతుం దన్నారు. కమిషన్లు మరింత సమర్థవంతంగా పనిచేయాలని, ప్రభుత్వాలు ప్రజాస్వామ్య మిత్ర వాతావరణాన్ని ప్రోత్సహించాలన్నారు. అప్పుడే హక్కులు కాపాడబడి, ప్రజలు ఆత్మగౌరవంతో జీవించగల రన్నారు. ఈ కార్యక్రమంలో యాదం, కిష్టయ్య, నర్సింలు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

చదువుతోనే బంగారు భవిష్యత్తు

-దుబ్బాక ఎస్ఐ

నవతెలంగాణ-దుబ్బాక



విద్యార్థి దశలో విలువైన సమయాన్ని వృథా చేయకుండా చదువుపైనే దృష్టి కేంద్రీకరించాలని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చదువే పునాది అని దుబ్బాక ఎస్ఐ వి.గంగరాజు స్పష్టం చేశారు. మంగళవారం మండల పరిధిలోని రామక్కపేట బాలికల గురుకుల పాఠశాలలో సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మహిళల రక్షణ చట్టాలు గురించి సిద్దిపేట షీ టీం బృందంతో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, ఆపద సమయంలో 100 నెంబర్కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్ఐ మానస, ప్రిన్సిపల్ శారద, ఉపాధ్యాయ బృందం, షీ టీం బృందం కిషన్, మమత, వీణకుమారి, ప్రవీణ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయండి

• ఎమ్మార్వోతో ఫోన్లో మాట్లాడిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

కొండపోచమ్మ సాగర్ భూనిర్వాసితులకు అందాల్సిన ప్లాట్లను సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామస్తులైన మామిడ్యాల్ గ్రామస్తులు మంగళవారం ప్రజావాణిలో కలెక్టర్ను కలిసి తమకు ఆర్అండ్ఆర్ ప్లాట్లు ఇవ్వడం లేదని మొరపెట్టుకున్నారు. జిల్లా కలెక్టర్ నిర్వాసితులతో మాట్లాడుతూ మీకు రావాల్సిన ప్లాట్లు మీకు ఇప్పిస్తామన్నారు. ఫోన్లో ములుగు ఎమ్మార్వోతో మాట్లాడి మామిడ్యాల గ్రామస్తులకు ప్లాట్ల రిజిస్ట్రేషన్, గ్రామస్తుల సమస్యలు త్వరగా పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఆ గ్రామస్తుల అనంతరం ములుగు ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డిని కలిశారు. ఎమ్మార్వో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నాతో ఫోన్లో మాట్లాడారని మామిడ్యాల గ్రామంలో ఎంత మందికి ఫుల్ ప్యాకేజీలు, 18 ఏండ్లు నిండిన వారికి ప్లాట్లు, ఒంటరి మహిళలకు ఎలాంటి రావాల్సిన ప్లాట్లు వెంటనే వేసి రిజిస్ట్రేషన్ చేయించి రెండు రోజుల్లో ఇస్తామన్నారు.

జిల్లా కలెక్టర్కు రుణపడి ఉంటాం

కొండ పోచమ్మ సాగర్ భూ నిర్వాసితులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మను చౌదరికి రుణపడి ఉంటామని అన్నారు. ఏడు ఏండ్ల నుంచి తిరుగుతున్నా కూడా మమ్మల్ని ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోలేదని జిల్లా కలెక్టర్ మను చౌదరి మాతో మాట్లాడి మా సమస్యలు పరిష్కరించి మాకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీలు ఇప్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

-ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి

నవతెలంగాణ-ములుగు

భూ నిర్వాసితులకు న్యాయం చేస్తామని ఎంఆర్ఓ ప్రవీణ్ రెడ్డి అన్నారు. మంగళవారం కొండపోచమ్మ సాగర్ భూనిర్వాసితులు సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనో చౌదరిని కలిసి సమస్యలను చెప్పుకొని వినతి పత్రం అందించారు. అనంతరం ములుగు ఎమ్మార్వో ఫోన్లో జిల్లా కలెక్టర్ చెప్పినట్లు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాలని వారు అన్నారు. ఎమ్మార్వో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఫోన్లో మాట్లాడారని రెండు రోజుల సమయంలోగా లిస్ట్ వెరిఫై చేసి రిజిస్ట్రేషన్ చేస్తామని ఎమ్మార్వో నిర్వాసితులతో అన్నారు. అనంతరం కలెక్టర్ ఎమ్మార్వో కు రిపోర్ట్ చేసిన పత్రాన్ని ఎమ్మార్వో అందించారు.

లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలి

-సీపీ డా. బి.అనురాధ

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



ఈనెల 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీపీ డా. బి.అనురాధ అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన కేసుల్లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చోరీ, చెక్ బౌన్స్ కేసులతో పాటు, ఇతర రాజీ పడ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో జీవితం పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృథా చేసుకోవద్దని, జ్యుడీషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

క్రమశిక్షణను అలవర్చుకోవాలి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్లోని విశ్వతేజ జూనియర్ కళాశాలలో మంగళవారం షీ-టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గజ్వేల్ సిఐ సైదా మాట్లాడుతూ విద్యార్థులు చెడు మార్గంలో వెళ్లకుండా క్రమశిక్షణతో కొనసాగిన ఉన్నత మార్గమే భవిష్యత్తు చక్కగా తీర్చిదిద్దుతుందని సూచించారు. ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ విద్యార్థులు మైనర్లుగా ద్విచక్ర వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. డ్రంకన్ డ్రైవింగ్లో ఉంటుందని తెలిపారు. షీటీమ్ ఎఎస్ఐ శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థి జీవితం విలువైనదని, విద్యార్థులు పైన దాడులు, ఈవ్టీజింగ్ వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే విద్యార్థులపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లా పట్టా పొందిన స్వామికి సన్మానం

-ప్రజ్ఞాపూర్ నివాసంలో సన్మానించిన కౌన్సిలర్ దంపతులు

నవతెలంగాణ-గజ్వేల్రూరల్



ప్రతి ఒక్కరు తమలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసినప్పుడే ఉన్నత శిఖరాలు అవరోధిస్తారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు కౌన్సిలర్ మర్యాల వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ అన్నారు. మంగళవారం జడ్ఎల్ ఎల్బీ పూర్తిచేసిన ఆ వార్డుకు చెందిన జాల స్వామిని అభినందనలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి పట్టుదలతో తన పని చేసుకుంటూ,మరో పక్క ఎల్.ఎల్.బి పట్టా పొందారన్నారు. అన్యాయాన్ని ఎదిరించి, ప్రతి ఒక్కరికి న్యాయం చేసే దిశగా ఈ న్యాయవాద వృత్తిలో మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరామ్ మల్లేశం, కళ్యాణ్, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి కలిచి వేసింది

-రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోలీస రాజులు

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి చెందడం కలిచి వేసిందని రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోలీస రాజులు అన్నారు. మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి పట్ల సిద్దిపేట జిల్లా రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసి, మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పోలీస్ సంఘం నాయకులు వీరారెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటాద్రి, మల్లయ్య, చంద్రయ్య, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లిని అవమానించిన దుర్మార్గుడు సీఎం రేవంత్ రెడ్డి

• పలు మండలాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు

నవతెలంగాణ-నంగునూరు



తెలంగాణ తల్లి విగ్రహం మార్పు, తెలంగాణ తల్లిలో బతుకమ్మను తీసేయడం పట్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు,బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు నిరసన వ్యక్తం చేస్తూ తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మార్చిందని తెలంగాణ విగ్రహాన్ని కాదని అది మమ్మాటికీ కాంగ్రెస్ తల్లేనని ఖండించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అనగోని కొండల్ రెడ్డి, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రమేష్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు గుడికందుల పద్మ పాల్గొన్నారు.

గజ్వేల్: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాన్ని సీఎం రేవంత్ రెడ్డి పాతర వేశారని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సచివాలయం ముందు ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం పోలిన బతుకమ్మను, కిరీటం, అలంకరణ వజ్రాలు లేకుండా చేశారని నిరసిస్తూ మంగళవారం గజ్వేల్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని విమర్శించారు. తెలంగాణ తల్లి కిరీటం, మెడలో ఉన్న బంగారు ఆభరణాలు, బతుకమ్మ తొలగించి కనీసం లేకుండా చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. నోట్ల కట్టలతో ఢిల్లీ పెద్దలకు కొనుక్కున్న రేవంత్ రెడ్డి విగ్రహాల మార్పుచ్చుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, మాజీ ఎంపీపీ దాసరి అమరావతి, మాజీ జెడ్పీటీసీ మల్లేశం, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశం గౌడ్, తదితరులు ఉన్నారు.

సిద్దిపేట: తెలంగాణ తల్లిని అవమానపరిచిన అత్యంత దుర్మార్గుడు సీఎం రేవంత్ రెడ్డి అని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు. మంగళవారం పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహం మార్పు, బతుకమ్మను తొలగించడం పట్ల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతుల కష్టం, వ్యవసాయానికి, సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మను తెలంగాణ తల్లి చేతిలో పెట్టామని ఆయన చేశామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సచివాలయంలో ఏర్పాటు చేసింది తెలంగాణ తల్లి విగ్రహం కాదని, అది కాంగ్రెస్ తల్లి విగ్రహం అని తెలిపారు. చేతిలో జొన్న కర్ర పెట్టడానికి తెలంగాణ తల్లి విగ్రహం కాదని గుర్తుంచుకోవాలని సూచించారు. బతుకమ్మను తీసేసిన నిన్ను చరిత్ర క్షమించదని చెప్పారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మెదక్ రోడ్డులో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ రోజ శర్మ, మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, మాజీ ఎంపీపీ శ్రీదేవి, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: రాష్ట్రంలో కాంగ్రెస్ తల్లి వద్దు తెలంగాణ తల్లి విగ్రహం ముద్దు అని బీఆర్ఎస్ జిల్లా నాయకులు నాగిళ్ల తిరుపతి గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహానికి నిరసనగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలి తప్ప కాంగ్రెస్ తల్లి విగ్రహం ఉండవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీల్లపల్లి, కల్ రామ్ నాయక్, లింగం, బదురు సాయిలు, ముస్తఫా, జగన్, కుమార్ సంపత్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక: తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకైన బతుకమ్మతో కూడిన తెలంగాణ తల్లి విగ్రహానికి బదులు రాష్ట్ర సర్కార్ ఏర్పాటు చేసిన హస్తం గుర్తుతో పోలిన కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని తెలంగాణ సమాజం అంగీకరించదని, ఈ చర్య యావత్ తెలంగాణ ప్రజలను అవమానించడమేనని బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి మండిపడ్డారు. నూతన తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు నిరసిస్తూ బీఆర్ఎస్ పిలుపుమేరకు మంగళవారం దుబ్బాక పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి, గన్నె భూమిరెడ్డి, ఆస స్వామి, బండి రాజు, బట్టు ఎల్లం, పర్ష కృష్ణ, మండల నర్సింలు, హర్ష వర్ధన్ పలువురు పాల్గొన్నారు.

అక్కన్నపేట: విగ్రహాలు మార్చడం అభివృద్ధి కాదని బీఆర్ఎస్ అక్కన్నపేట మండల అధ్యక్షుడు పెసరి సాంబరాజు అన్నారు. మంగళవారం మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం సాంబరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ అభివృద్ధిని మరిచిపోయి విగ్రహాలను మార్చడం, బీఆర్ఎస్ పేరును బీజేపీ చేయడం వంటివి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి అవమానపరిచారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ భీల్ నాయక్, నరేందర్ రెడ్డి, అన్వర్ పాషా, పరశురాములు, సదయ్య, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల: కాంగ్రెస్ తల్లి వద్దు తెలంగాణ తల్లి ముద్దు అంటూ బీఆర్ఎస్ పిలుపు మేరకు మంగళవారం చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పంచామృత పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ అధ్యక్షులు సాతల్ల జగన్, మహేందర్, పెదరాజు ఎల్లారెడ్డి, మీస పార్వతి, వెంకటేష్లు, నర్సింహారెడ్డి, గిరి, నరసింహ, చంద్రమౌళి, కిష్టయ్య, నరసింహులు, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావిప్లవకారుడు పండుగ సాయన్న

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రజా విప్లవకారుడు పండుగ సాయన్న అని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం పండుగ సాయన్న 134వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య కాలంలోనే ఉద్యమాలు, నిజాం రాజ్యంలో జరిగిన తిరుగు బాట్లు ఒక సమగ్రంత చరిత్ర అని, ఈ సమగ్రంత చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన వాడు పండుగ సాయన్న అని అన్నారు. ఆయన చూపిన బాటలో ముదిరాజులు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యువత రాష్ట్ర అధ్యక్షులు పడిగె ప్రశాంత్ ముదిరాజ్, చిన్నకోడూరు వైస్ ఎంపీపీ శీలర పాపయ్య, రాష్ట్ర నాయకులు జిల్లెల్ల సుధాకర్ ముదిరాజ్, సురేష్ నారాయణ ముదిరాజ్, పల్లె లింగం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి: తెలంగాణ సాయుధ పోరాటంలో స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహా నాయకుడు పండుగ సాయన్న అని ఆయన చేసిన సేవలు మరువలేనివని ముదిరాజ్ సంఘం నాయకులు అన్నారు. మంగళవారం మండలంలోని మల్లుపల్లి గ్రామంలో పండుగ సాయన్న134 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

భూమి ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేశాడు

-సీపీకి ఆఫీస్ ముందు పురుగుల మందు డబ్బాతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



భూమి ఇప్పిస్తానని చెప్పి రూ.9 లక్షలను తీసుకొని ఏండ్లు గడుస్తున్న భూమి ఇప్పించ కపోగా, తన డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరినప్పటికీ, వారిని ఇవ్వకపోవడంతో, ఆతను పసి సీ ఆఫీస్ ముందు ఓ వ్యక్తి పురుగుల మందు డబ్బాతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సిద్దిపేట పట్టణంలో సీపీకి ఆఫీస్ ముందు చోటుచేసుకుంది. సిద్దిపేట అర్బన్మండలం, పొన్నాల గ్రామానికి చెందిన బాలకుడు నారాయణ తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట పట్టణంలోని సీడీపీఓ ఆఫీస్ లో బిల్ కలెక్టర్ ఉద్యోగం పనిచేసే శ్రీనివాస్ అనే వ్యక్తి కొద్ది ఏండ్ల క్రితం తనకు భూమి ఇప్పిస్తానని చెప్పి, తన వద్ద నుంచి రూ.9 లక్షలు తీసుకున్నాడని, ఏండ్లు గడుస్తున్నా భూమి ఇప్పించకపోవడంతో, మధ్యవర్తుల సమక్షంలో రూ.6 లక్షలకు ఒప్పుకొని, రూ.1 లక్ష చెల్లించినట్టు తెలిపారు. మిగతా రూ.5 లక్షలు ఇవ్వమంటే ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో ఆతను పనిచేసే ఆఫీస్ ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసినట్టు తెలిపారు. కాగా ఆతను పురుగుల మందు తాగుతున్న ఆఫీస్ సిబ్బంది అడ్డుకొని పురుగుల మందు డబ్బాను లాక్కున్నారు.